నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శనివారం 31 జనవరి 2026 పేజీలు 8




8 లో...

# ఒంగోలుకు విమానాశ్రయం

ఒంగోలు గగనతలంలో అభివృద్ధి కలలు నిజమవుతున్న వేళ

ఒంగోలులో ప్రీ ఫీజిబులిటీ స్టడీ పూర్తి

ప్రయాణ సౌకర్యం నుంచి ఉపాధి వరకూ సౌకర్యం



5 లో...

## ముమ్మరంగా కలెక్టరేట్‌లో నిర్మాణ పనులు

పనులను పరిశీలించిన కలెక్టర్ పి.రాజాబాబు, జెసి శ్రీనివాసులు






# కనిగిరికి రైలొచ్చింది..

ఎన్నో దశాబ్దాల కల, నిరీక్షణ ఫలించడంతో ఆనందం

పెద్దసంఖ్యలో తరలివచ్చి సంబరాలు చేసిన ప్రజానీకం

ప్రజలతో కలిసి సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి




కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ప్రాంత ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా కలగన్న రైలు కల ఎట్టకేలకు సాకారం అయింది. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ కనిగిరి వరకు పూర్తి కావడంతో, రైలు కనిగిరి రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని పురస్కరించుకుని కనిగిరి రైల్వేస్టేషన్ వద్ద ప్రజలు అపూర్వ సంబరాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్ల కల.. ఇన్నాళ్ల నిరీక్షణ.. ఈరోజు నిజమైన ఆనందం అంటూ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైలు కనిగిరికి చేరుకున్న వేళ స్టేషన్ ప్రాంగణం నినాదాలు, హర్షధ్వానాలతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి రైల్వే స్టేషన్‌కు చేరుకొని ప్రజలతో కలిసి ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొన్నారు. రైల్వే లైన్ పూర్తవడం వల్ల కనిగిరి నియోజకవర్గానికి రవాణా, వాణిజ్యం, విద్య, ఉపాధి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షను నెరవేర్చిన ఈ రైల్వే ప్రాజెక్ట్ కనిగిరి అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందన్నారు. రైల్వే

మిగతా 8లో

## విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలి

విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా దృష్టి సారించాలి: మంత్రి డాక్టర్ స్వామి

ఆంధ్రకేసరి యూనివర్శిటీలో నూతనంగా గురుకులాల్లో నియమితులైన టిజిటి, పిఈటీలకు శిక్షణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి స్వామి అన్నారు. శుక్రవారం ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీలో డీఎస్సీ ద్వారా నూతనంగా అంబేద్కర్ గురుకులాల్లో నియమితులైన టిజిటి, పిఈటీలకు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ శిక్షణలో భాగంగా షార్ట్ స్వచ్ఛంద సంస్థ, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతపై 'డెటాల్ బానేగా స్వచ్ఛ ఇండియా'పై అవగాహన కల్పించడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన చెప్పారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా వంద శాతం ఉత్తీర్ణత కచ్చితంగా సాధించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.14 కోట్లతో గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు వంట వారికి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లను 10కి పెంచామని తెలిపారు. 2017లో ఐఐటి, నీట్‌లో శిక్షణ ఇవ్వటం ద్వారా ఎంబీబీఎస్ 20 మందికి ఎన్ఐటి, ఐఐటిల్లో 37 మందికి సీట్లు వచ్చాయన్నారు. వారికి సీఎం ఒక్కొకరికి లక్ష నగదు బహుమతిగా అందించారని మంత్రి తెలిపారు. విద్యార్థులకు విద్యతో

మిగతా 8లో

## భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి



జెసిగా బాధ్యతలు చేపట్టిన కల్పనాకుమారి

పథకాలు అర్హులకు అందేలా పర్యవేక్షిస్తాం

కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేత

నూతన జెసికి శుభాకాంక్షలు తెలిపిన యంత్రాంగం

సూర్యప్రతినిధి, ఒంగోలు

జిల్లాలో క్షేత్రస్థాయిలో నెలకొని ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టరుగా శుక్రవారం ఉదయం ఆమె బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, ఇతర రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలకగా, హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పనా కుమారి

మిగతా 8లో



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: డీఎస్పీ

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: దుర్వ్య సనాలకు అలవాటు పడి దొంగతనాలకు, అసాంఘిక కార్యక్రమాలకు పాలుపడితే చట్టం చూస్తూ ఊరుకోదు అని రేపల్లె డిఎస్పి ఆవల శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని గుళ్లపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బోర్లమ్మ డొంక ప్రాంతంలో ఉన్న నివాసాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో కలిసి మూడు గంటలపాటు తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు మనుషుల



జీవితాలను నాశనం చేస్తాయని వాటిని సేవించిన కలిగి ఉన్న నేరమన్నారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాలతో తమ బంగారం లాంటి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని దీనిని సమూలంగా నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టిందన్నారు. ఈ తనిఖీలలో ఎలాంటి మత్తు పదార్థాలు లభ్యం కాలేదని కానీ సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 29 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకు న్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలు ముందు ముందు కాలంలో ఇంకా జరుగు తూనే ఉంటాయని ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు చట్ట వ్యతిరేక విధానాల కు పాల్పడకుండా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామ స్తులతో మత్తు పదార్థాల సేవనకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చుండూరు సిఐ ఎం ఆనందరావు, రూరల్ సీఐ సురేష్ బాబు, ఎస్ఐ లు టి అనిల్ కు మార్, జి శ్రీనివాసరావు, కే తిరుపతి రావు, జగజీవన్, భార్గవ్, రాజ్యలక్ష్మి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## శాస్త్రీయ పద్ధతుల్లో లేగ దూడలను పెంచాలి

కారంచేడు, మేజర్‌న్యూస్: పాడి రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో లేగ దూడలను పెంచడం ద్వారా ఆర్థిక లాభాలు అర్జించవచ్చని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో శుక్రవారం పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని పర్చూరు ఏఎంసీ చైర్మన్ జి సాంబశివరావు అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దూడల పోషణ, ఎదుగుదల, అందం, పలు అంశాలను పరిగణలోకి తీసుకొని పాడి రైతులకు బహుమతులను అందించారు. అలాగే దూడల బలం ఎదుగుదల కోసం టానిక్ మినరల్ లిక్విడ్స్ అందించారు. పాడి రైతులు పశువుల పెంపకంలో పశువైద్యాధికారులు సిబ్బంది సూచనలు సలహాలు మేరకు పశువులకు, దూడలకు తగు మోతాదులో వ్యాక్సిన్లు వేయించాలని తద్వారా పశువులు ఆరోగ్యంగా ఉంటాయని వైద్యులు పాడి రైతులకు తగు సూచనలు చేశారు కార్యక్రమంలో పశు వైద్య అధికారులు డాక్టర్ భాగ్యరాజ్, డాక్టర్ మాధవి డాక్టర్ ఆశ, డాక్టర్ రవికుమార్ అరుణ టిడిపి నాయకులు ఇండ్లమూడి బంగారు బాబు పాల్గొన్నారు.




## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

కొల్లూరు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని దోనేపూడి సూపర్వైజర్ ఫజరున్నిసా అన్నారు. శుక్రవారం పోతార్లంక అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఫజరున్నిసా ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో సూపర్వైజర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపితే బాలికలకు అనారోగ్య సమస్యలు వస్తాయి అన్నారు. బాల్య వివాహాలు జరగడానికి కారణాలు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా అంగన్వాడీ కార్యకర్తలకు కృషి చేయాలన్నారు. కిశోర బాలికలకు యుక్త వయసు వరకు వివాహాలు జరపరాదన్నారు. బాల్య వివాహ రహిత ప్రచార కార్యక్రమాలను ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల మానసిక ఎదుగుదల ఉండదు అన్నారు. కార్యక్రమం పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు . బాలికలకు విద్యా ఉపాధి ఆరోగ్య తదితర విషయాలలో ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ ఫజరున్నిసా, అంగన్వాడి కార్యకర్తలు చిన్నమ్మాయి తల్లులు పాల్గొన్నారు.



## ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిధిలోని ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు మేథస్ టాలెంట్ టెస్ట్‌లో పలు బహుమతులు గెలుపొందారు. శుక్రవారం చెరుకుపల్లి శ్రీరామశాస్త్రి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఊచావారిపాలెం పవిత్ర వెల్ఫేర్ సొసైటీ వారు రెండు దశల్లో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ స్థానంలో ఎస్‌కె అయాన్ (10వ తరగతి), టి. సుభాషిణి (8వ తరగతి), ద్వితీయ స్థానంలో పి. యశ్విని (6వ తరగతి), రుత్విక (3వ తరగతి), తృతీయ స్థానంలో ఎం. నేహాశ్రీ (4వ తరగతి)లు గెలుపొందారు. వీరితోపాటు పి. తోజోరమణ, పి. రమ్యశ్రీ, యు. సోహిత్, వి. మౌర్య, ఎం. శ్రీకర్‌లు బహుమతులు అందుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను సొసైటీ నిర్వాహకులు గొల్లపూడి సాంబశివరావు, పాఠశాల డైరెక్టర్ యోనాబాబు, జనసేన పిఓసి మత్తి భాస్కరరావు, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## హై-వెండ్ విద్యార్థుల క్రీడా ప్రతిభ అభినందనీయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం హై-వెండ్ హైస్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని, బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారీ శ్రీనివాస్ అన్నారు. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెంలోని హై వెండ్ హైస్కూల్ విద్యార్థులు బాక్స్ లంగడి పోటీలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాక్స్ లంగడి పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించారన్నారు. ఈ నెల జనవరి 16, 17, 18 తేదీలలో మహారాష్ట్ర, షిరిడిలో జరిగిన బాక్స్ లంగడి పోటిలలో పి.హర్ష వర్ధన్,ఎస్. చరణ్ కుమార్ రెడ్డి, ఎం.నితీష్, సిహెచ్ శర్వాని, కె.అభినవ్ రెడ్డి, పి.మంజూర్ ఖాన్, పి. వెంకట సాయి విజేతలుగా నిలిచారు. వీరిలో సిహెచ్ శర్వాణి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక అయ్యిందని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా అభినం దించారు. హై-వెండ్ హైస్కూల్ చదువుతో పాటు క్రీడలలో రాణించడం జిల్లాకు గర్వకారణమని డి ఇ ఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. హై-వెండ్ యాజమాన్యాన్ని,పి ఈ టి వీరశేఖర్ ని క్రీడాకారులని అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉదయ చంద్రరావు ,ప్రముఖ ఆడిటర్ పుప్పాల. సాయిబాబు, మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయి మహేంద్ర బాబు, డైరెక్టర్స్ చాందిని, ఆంజనేయ ప్రసాద్, వెంకట జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన చిన్ని శ్రీనివాస్



అద్దంకి, మేజర్‌న్యూస్: స్వచ్ఛాంధ్ర కార్పొరే షన్ బోర్డు చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ను అద్దంకి జోనల్ స్వచ్ఛంద్రా కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాస్ విజయవాడలో కలిశారు. మన అద్దంకి పట్టణాన్ని స్వచ్ఛ అద్దంకిగా తీర్చిదిద్దే దిశగా చైర్మన్ తో మాట్లాడినట్లు చిన్ని శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలో చెత్త పూర్తిగా తొలగిం చేందుకు అద్దంకి పట్టణానికి ఒక కంపెక్టర్ అవసరమని తెలియజేస్తూ, గతంలో మున్సిపల్ మినిస్టర్ నారాయణ కు కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో స్వచ్ఛం ద్రా కార్పొరేషన్ నుండి ఇచ్చిన నాసిరకం సెప్టిక్ ట్యాంక్ క్లీన్నింగ్ వెహికల్ నిరూపయో గంగా, మరమ్మత్తులు తో ఉందని, అదే విధంగా మూడు ఈ ఆటోలు లు కూడా రిపేరులో ఉన్నాయని, వీటి మరమ్మతుల నిమిత్తం సహకరించవలసిందిగా చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చినట్లు చిన్ని శ్రీనివాసరావు తెలిపారు.

## 5న జరిగే మహాసభలను జయప్రదం చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీఆర్ ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లు, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ముందుండి పోరాడుతున్నదని అమరావతి జిల్లా ఏ పి జే ఏ సి చైర్మన్ సి. హెచ్. సురేష్ బాబు స్పష్టం చేశారు. శుక్రవారం రేపల్లె తహసీల్దార్ వారి కార్యాలయంములో పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడు తూ ఫిబ్రవరి 5వ తేదీన విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్న అమరావతి జేఏసీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి బాధ్యతగా కదిలి రావాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాట జెండా ఎత్తుకుంటామని స్పష్టం చేశారు. ఈ మహాసభ లలో పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు, ఐ ఆర్ ప్రకటన, ఉద్యోగులకు రావలసిన డి ఏ ల బకాయిలు, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ టైం స్కెలు, పెన్షనర్ల క్వాంటం స్కీమ్ పొందుటకు సంభందించిన అన్ని రకముల సమస్యలు ను చర్చించి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం ద్వారా సాధించుటకు ఈ మహాసభలు జరుగుతున్నాయని, బాపట్ల జిల్లాలోని ఉద్యోగులందరు హాజరు కావాలని రేపల్లె డిప్యూటీ తహసీల్దార్ టి. నిరంజన్ రావు, రేపల్లె డివిజన్ సెక్రెటరీ టి.చంద్రశేఖర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ సాయి వెంకట్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా కోశాధికారి కరి శ్రీనివాసరావు, కలెక్టరెట్ యూనిట్ కార్యదర్శి సుమంత్ రాజ్, మండల గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు గ్రామ రెవిన్యూ సహాయకులు, జేఏసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులకు శిక్షణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల క్లస్టర్ గ్రామంలో వ్యవసాయ శాఖ వారు వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం ఆర్కె వివై- ఆర్ఏడి పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్ ఎర్రగొండపాలెం ఈ.వెంకటరమణ పాల్గొని రైతులకు వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం యొక్క విధి విధానాల గురించి అలాగే ఈ పథకంలో సమగ్ర సుస్థిర వ్యవసాయం ద్వారా రైతులు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వము గిరిజన రైతులకు కుటుంబానికి 30 వేల రూపాయలు వరకు ఈ పథకం కింద రాయితీస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి.పరిపూర్ణ, గ్రామ రెవెన్యూ అధికారి వెంకటయ్య, ఎన్జీవో సిబ్బంది చింతల క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా సిద్ధాంతం చిరస్మరణీయం



పామూరు, మేజర్‌న్యూస్: సత్యాగ్రహాన్ని ఆయుధంగా అహింసను మార్గంగా చేసుకొని యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించిన మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీతో పాటు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దారపనేని రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.



## రైస్ మిల్లులో తనిఖీలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం జాతీయ రహదారి పక్కన శ్రీ రామాంజనేయ రైస్ మిల్ ను ఆర్ డి ఓ గ్లోరియా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక తనిఖీలలో బాగంగా స్టాక్, రికార్డులను పరిశీలించారు.రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీదేవి, ఆర్ ఐ మాధవ్ కిరణ్,పబ్బిశెట్టి వెంకట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్.. పలు రైళ్లు ఆలస్యం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు సమీపంలో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడ్స్ రైలులోని వ్యాగన్లు పక్కనే ఉన్న రెండు రైల్వే ట్రాక్‌లపై పడిపోయాయి. దీంతో ఆ మార్గంలో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే శాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. గూడ్స్ బోగీలు పట్టాలు తప్పడంతో విజయవాడ - చెన్నై ప్రధాన రైల్వే మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాదం కారణంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి. దాంతో ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు. రైల్వే ట్రాక్ పునరుద్ధరణకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

## సిపిఎం శ్రేణుల ప్రతిజ్ఞ



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో శుక్రవారం గాంధీజీ విగ్రహం ఎదుట ప్రతిజ్ఞ చేశారు. పాత చట్టాన్ని అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నెరుసుల వెంకటేశ్వర్లు, కోదాటి కోటేశ్వరరావు, పలతోటి శ్రీమన్నారాయణ తేళ్ల ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ఈవోకి ఉత్తమ ప్రశంసాపత్రం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదగా చీమకుర్తి గ్రూప్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి డి.రజిని కుమారికి ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. దేవాలయాల అభివృద్ధికి తను చేసిన సేవలు గుర్తింపుగా కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. దీంతో కార్యనిర్వాహణాధికారి డి.రజనీకుమారికి చీమకుర్తి గ్రూప్ దేవాలయాలు అర్చకులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నేరాలపై నిఘా.. పోలీసులు అలర్ట్

### నిఘా నీడలో ఉమ్మడి ప్రకాశం జిల్లా - రాత్రివేళల్లో కట్టుదిట్టమైన బందోబస్తు

### జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ - డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం

### ఉమ్మడి ప్రకాశంపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నేరాలు, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రాత్రివేళల్లో పోలీసు నిఘాను మరింత పెంచారు. సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు పది నియోజకవర్గాల్లో రాత్రి బందో బస్తును పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై డయల్ 100, హైవే మొబైల్ వాహనాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోంది. నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలను నివారించేం దుకు డ్రైవర్లకు 'వాష్ అండ్ గో' నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తు న్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే లారీలు, బస్సులు, టాటా మ్యాజిక్, మినీ వ్యాన్ల డ్రైవర్లను ఆపి ఫేష్ వాష్ చేయిస్తూ, అవసరమైతే కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తున్నారు.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నేరాలు, రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళ పోలీసు నిఘాను మరింత పెంచారు. నేరాలు, ప్రమాదాలు నియంత్రించటంలో జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో రాత్రి వేళలో బందోబస్తు నిర్వహిస్తు న్నారు. సిఐలు, ఎస్ఐలు ఉమ్మడి జిల్లాలోని







ఒంగోలు, మార్కాపురంతో పాటు, గిద్దలూరు, అద్దంకి, నాగులుప్పలపాడు, కందుకూరు, కనిగిరి, పొదిలి తదితర నియోజకవర్గాల్లో పటిష్ట బందో బస్తును చేపట్టారు. రాత్రి వేళల్లో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవటంతో పాటు వాహనదారుల ధృవీకరణ పత్రాలు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎక్కడి నుంచి వస్తున్నారు.. ఎక్కడికి వెళ్తున్నారు.. పూర్తి సమాచారం తెలుసు కుంటున్నారు. రాత్రివేళ ద్విచక్రవాహనదారుల నుంచి వివరాలు తెలుసుకుని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు చేస్తున్నారు. నేరాల నివారణే లక్ష్యంగా రాత్రి వేళ పకడ్బందీగా గస్తీ నిర్వహిస్తున్నారు. పోలీసు అధికారులు నైట్ రౌండ్స్‌లో భాగంగా బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, ప్రార్ధనా మందిరాలు, ఏటిఎంలు, వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా గస్తీ నిర్వర్తించాలని సూచించారు.

#### డ్రైవర్లకు అవగాహన

దూర ప్రాంతాల నుంచి లారీలు, బస్సులు, టాటా మ్యాజిక్, మినీ వ్యాన్లు డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లను ఆపి ఫేష్ వాష్ చేయిస్తున్నారు. నిద్రమత్తు వస్తే కొద్దిసేపు వాహనాలు నిలుపుదల చేయాలని, అంతేకాని నిద్రమత్తులో డ్రైవింగ్ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని అవగాహన కల్పిస్తున్నారు. రాత్రి వేళ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచనలు చేశారు. ద్విచక్రవాహనదారులను హెల్మెట్ ధరించాలని, ధృవీకరణ పత్రాలు లేని వారికి జరిమానాలు విధిస్తున్నారు.

#### మండల కేంద్రాల్లో గస్తీ

జిల్లా కేంద్రమైన ఒంగోలు, మార్కాపురంతో పాటు మండల కేంద్రాల్లో ప్రధాన వీధుల్లో సైతం పోలీసు సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నారు. సైతం రాత్రి వేళ ఏటిఎం సెంటర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, నేరాల నియంత్రణకై ప్రతీ నిత్యం పోలీసులు పర్యవేక్షణ చేయటంతో పాటు సీసీ కెమెరాల ద్వారా పోలీసు స్టేషన్ నుంచి నిఘా ఉంచారు. దొంగతనాలు జరుగకుండా ఎప్పటికప్పుడు పోలీసులు డ్యూటీలు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నారు. మండల కేంద్రాల్లో పేకాట శిబిరాలు నిర్వహించే వారిపై దాడులు చేయటంతో పాటు మహిళలను ఇబ్బంది పెట్టే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. పలు విద్యాసంస్థల వద్ద సైతం నిఘా పెట్టి మహిళలకు, విద్యార్థులకు భద్రత కల్పిస్తున్నారు. ఆపదలో ఉన్నామని చెబితే సాయమందించేందుకు పోలీసులు సిద్ధంగా ఉంటున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు

సూర్యప్రతినిధి, బాపట్ల: బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో మార్టూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద మార్టూరు పోలీసులు సీజ్ చేసిన 198 కేజీల గంజాయికి సంబంధించిన కేసు వివరాలను వెల్లడిం చారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌కి రాబడిన సమాచారం మేరకు మార్టూరు పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావును అప్రమత్తం చెయ్యడంతో ఇన్స్పెక్టర్ వారి స్టేషన్ సిబ్బంది, ఈగల్ టీమ్ తో కలిసి బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. బొలెరో మినీట్రక్కు వాహనము తనిఖీ చెయ్యగా అందులో 99 గంజాయి ప్యాకెట్ లను గుర్తించారు. ఒక్కొక ప్యాకెట్‌లలో 2 కేజీల గంజాయి ఉన్నది. జనవరి 30న ఉదయం వాహనంలో ఉన్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారు అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.25,00,000 విలువ గల 198 కేజీల గంజాయిని, గంజాయి తరలించడానికి




వినియోగించిన బొలెరో మినీట్రక్కు వాహనాన్ని, ముద్దాయిలకు చెందిన రెండు సెల్ ఫోన్‌లను సీజ్ చేశారు. ఈ కేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి ఫార్వర్డ్, బ్యాక్వర్డ్ లింకేజీలను కనుగొని కేసుతో సంబంధం ఉన్న మిగిలిన ముద్దాయిలను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ జి రామాంజనేయులు ఆధ్వర్యంలో ముద్దాయిలను అత్యంత చాకచక్యంగా పట్టుకోవటంలో ప్రతిభ కనభరిచిన మార్టూరు ఇన్స్పెక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్సై షేక్ సైదా, హెడ్ కానిస్టేబుల్‌లు కోటేశ్వరరావు, ఆంజనేయులు, కానిస్టేబుల్‌లు రమేష్, నాగేశ్వరరావు, శివకుమార్ మరియు హోంగార్డ్‌లు రవి, రషీద్‌లను బాపట్ల జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఊట్ల నాగేశ్వరరావుకు పితృ వియోగం పలువురి సంతాపం



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు తండ్రి సుబ్బయ్య శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు కార్యకర్తలు ఆయనను పరామర్శించారు అద్దంకి వైసిపి ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు. సంతమాగులూరు జడ్పిటిసి ఆదవి శ్రీనివాసరావు సీనియర్ వైసీపీ నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ రాణి రాజ్ హోటల్ బుజ్జి పలు వురు నాయకులు కార్య కర్తలు ఊట్ల నాగేశ్వర రావును పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నూతన చట్టాలపై అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నూతన చట్టాలపై ఎస్ఐ కె.కమలాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఊళ్ళగల్లు గ్రామ ప్రజలకు నూతన చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, డ్రైవింగ్ లైసెన్స్ లేక పోయిన, వాహనాలకు సరైన పత్రాలు లేక పోయిన పెంచిన జరిమానాలు విధించునున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**ADDANKI MUNICIPALITY**

**E-Procurement Tender Notice**

| S. No. | Tender Notice Nos | Name of the Work | Estimate Amount (Rs.in Lakhs) |
|---|---|---|---|
| 1. | 07/NIT/2025-26 to 46/NIT/2025-26 | Addanki Municipality - BPS & LRS and General Funds - CC Roads, Drains and De- Siltation of Drains | 323.00 |

Download Start Date & Time : 03/05/2025 7.00 PM
Download End Date & Time : 17/05/2025 7.00 PM
Receipts of Bids end Date & Time : 19/05/2025 3.00 PM
PQ Stage Opening Date & Time : 19/05/2025 3.30 PM
For further details visit "www.eprocurement.gov.in"
Contact Phone No. : 7331143660

Commissioner,
Addanki Municipality

## నేడు కారంచేడు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు శనివారం కారంచేడు గ్రామంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని కొడవలి వారి పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయనున్నారు. అనంతరం 30 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లకు సైడ్ డ్రెయిన్ లకు శంకుస్థాపన , 70 లక్షల రూపాయల వ్యయంతో జల జీవన్ మిషన్ ఫిల్టర్ బెడ్స్ పనులకు శంకుస్థాపన మధ్యాహ్నం 12 గంటలకు ఎస్సీ కాలనీలో పెన్షన్ పంపిణీ అనంతరం 2.25 కోట్లతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపన అనంతరం స్వర్ణ పాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పెన్షన్ పంపిణీలో స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు క్యాంపు కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా కారంచేడు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



## తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని వినతి

- **తక్షణమే ఎస్సీ గ్రాంట్ ద్వారా కోటి రూపాయలు మంజూరు చేసిన మంత్రి**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు మున్సిపాలిటీలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. రానున్న వేసవిలో పట్టణ ప్రజల త్రాగునీటి సమస్యను పరిష్కారం చేసేందుకు, ముందస్తు చర్యలు చేపట్టెందుకు నిధులు మంజూరు చేయాలని వారికి విన్నవించారు. తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ, ఎస్సీ గ్రాంట్ ద్వారా తక్షణ సహాయంగా కోటి రూపాయలు నిధులు మంజూరు చేశారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## దేవాలయాల్లో హుండీల లెక్కింపు



పిట్లలవానిపాలెం మేజర్ న్యూస్: చందోలు గ్రామంలో కల మూడు దేవాలయాలలో అనగా శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థాన ము,శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం, శ్రీ బంద్లమ్మ అమ్మవారి దేవస్థానములలో ఉప కమిషనర్ దేవాదాయ శాఖ గుంటూరు వారి ఉత్తర్వుల మేరకు అధికారులు, ధర్మకర్తల మండల సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలియపరిచారు.

# అదనపు సర్వేలతో ఏఎన్ఎంల ఇబ్బంది

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని సచివాలయం గ్రేడ్ 3 ఏఎన్ఎంలకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేయమంటూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని కుటుంబ హెల్త్ సర్వే హెల్త్ సర్వేలే కాకుండా, సామాజిక పెన్షన్ల తప్ప ఏ ఇతర శాఖ కార్యక్రమాల విధుల నుండి వారిని తప్పించి పని భారాన్ని తగ్గించమంటూ బాపట్ల జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ కు ఏఎన్ఎంలు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి శ్రీ పసుమర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో సచివాలయ ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహిస్తూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించామని సచివాలయం గ్రేడ్ 3 ఏఎన్ఎం లను మానసికంగా ఒత్తిడికి గురి చేస్తూ వారికి మెమోలు జారీ చేస్తామంటూ మీ జీతభత్యాలను నిలిపివేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని



ఒకవైపు మాతృ శాఖ అయిన వేద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ రకాల యాప్ వర్కులు నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అయినా బిపి మలేరియా డెంగు కుష్ఠువ్యాధి ఇమినేషన్ ప్రోగ్రాం మాత శిశు సంరక్షణ ఆర్సీహెచ్ ఐహెచ్ఏఐపి కుటుంబ నియంత్రణ పరిచే రాలా పారిశుద్ధ్యం ఎన్ సి డి సిడి సర్వే స్కూల్ హెల్త్ మరియు ప్రతినెల 1వ తారీకు సామాజిక పెన్షన్ పంపిణీ చేయుచు తరచు ఆరోగ్య అధికారులు నిర్వహించే జూమ్ మీటింగ్లకు హాజరవుతూ అన్ని ర కార్యక్రమాలను సకాలంలో చేయడానికి సమయం కాలక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అనేక కార్యక్రమాలు చేయుచున్న క్రమంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన బాపట్ల జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ శాఖకు సంబంధం లేని ఇతర శాఖల విధులను వారిపై మోపి ఒత్తిడి గురి చేస్తున్నారని. దీనిపై కలెక్టరు కి ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ వారు సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపుతామని అన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె సుధాకర్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ జె మార్త బాపట్ల జిల్లా మహిళా విభాగ ప్రెసిడెంట్ షేక్ కబీరా రవిబాబు ఆర్ సుబ్బారావు ప్రభావతి సునీత రాధా స్వప్న రుక్మిణీ పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలు, గంజాయి నియంత్రణలో బాపట్ల జిల్లా ప్రథమస్థానం

**సూర్యప్రతినిధి, బాపట్ల**

మత్తుపదార్థాలు, గంజాయి నియంత్రణలో బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల జిల్లాస్థాయి నియంత్రణ, సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. మత్తు పదార్థాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల ఉత్పత్తి మూలాలను గుర్తించి, జిల్లాలో పూర్తిస్థాయిలో అరికట్టాలని కలెక్టర్ చెప్పారు. ఈ ప్రాంతాలలో ఇప్పటివరకు398 కేసులు నమోదు అయ్యాయని, ఏడు వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. 61.370 కిలోల గంజాయిని బాపట్ల జిల్లాలో స్వాధీనం చేసుకున్న ట్లు వివరించారు. గడిచిన నెల రోజుల్లో మూడు కేసులు నమోదు అయ్యాయన్నారు. బీహార్, ఒడిస్సా రాష్ట్రాల నుంచి కూలి పనులకు అధిక సంఖ్యలో వలసలు వస్తున్న వారే గంజాయి దిగుమతి చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆ దిశగా నిఘా ఉంచామన్నారు. ఇప్పటికేపలుమార్లు రైళ్లలో తనిఖీలు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నా



మన్నారు. మత్తు పదార్థాలు, గం జాయి వంటి మాదకద్రవ్యాలు ఏ ప్రాంతాల నుంచిఉత్పత్తి అవుతున్నాయో నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. మాదకద్రవ్యాల నుంచి యువతను కాపాడడానికి జిల్లా స్థాయిలో 661 విద్యార్థుల క్లబ్ లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో చైతన్య కార్యక్రమాలు చేపట్టామన్నారు. రిసార్ట్స్ లాడ్జిలు వద్ద ప్రచార పత్రాలు, గోడపత్రాలు ఉంచాలని అధికారులకు ఆదేశించారు. గంజాయి వినియోగానికి మరుగ్గా ఉన్న 71 ప్రాంతాలను గుర్తించామన్నారు. ఆ ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, ఆ ప్రాంతాలలో డ్రోన్ ల ద్వారా సర్వేలెన్స్ చేస్తున్నామన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద మరింత పరిశీలన, పర్యవేక్షణ, నిఘా ఉంచామన్నారు. సీసీ కెమెరాలు, ఫెన్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆ ప్రాంతాలలో పటిష్టమైన భద్రత కొరకు ఎలాంటి అవసరాలు ఉన్నాయో వాటిపై బాపట్ల సేవా సేతు వెబ్ సైట్ లో నమోదు చేయాలన్నారు. వివరాలను నిక్షిప్తం చేయగానే దాతలు ముందుకు వస్తారని ఆయన సూచించారు. మాదకద్రవ్యాల ఉత్పత్తి, అక్రమ రవాణా, వినియోగాన్ని బాపట్లలో పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ డి.రామాంజనేయులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, కమిటీలోని జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలో 65 మంది ఎంపిక






కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన,హెటిరో ల్యాబ్స్, యస్.బి.ఐ క్రెడిట్ కార్డ్స్, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మా, కృష్ణ పట్నం పోర్ట్ మొదలైన ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపెనీలకు 178మంది హాజరుకాగా వారిలో 65 మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి రవితేజ యాదవ్ తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా రాణి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళాలను, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరైన యువత అందరూ వారి వారి విద్యార్హత, వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలను పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమానికి జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ బీగాల, కళాశాల ప్లేస్మెంట్, ఇంటర్న్‌షిప్ ఇంచార్జ్ బాలకృష్ణ,యంగ్ ప్రొఫెషనల్ ఈ.రమేష్, సీడాప్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ అజయ్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బెనర్జీ బాబు, నాథన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధి హామీ బిల్లులను మార్చి 15లోపు అప్‌లోడ్ చేయండి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి మార్చి 15వ తేదీ లోపు బిల్లులను కూడా అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డ్వామా, పంచాయతీరాజ్ అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై ఆయన ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని స్పష్టంగా చేశారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రాధాన్యత ప్రాతిపదికన కొత్త పనులపైనా దృష్టి పెట్టాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో, ముఖ్యంగా బాలికల హాస్టళ్లలో మార్చి 8వ తేదీ నాటికి టాయిలెట్ల నిర్మాణాలు, మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. అశోక్, ఆయా శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూలులో ఆరోతరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దదోర్నాలలో ఏకలవ్య మోడల్ స్కూల్లో 2026-2027 సంవత్సరానికి గాను 6 తరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. విద్యా సంవత్సరంలో 5 తరగతిలో తెలుగు/ ఇంగ్లీషు మీడియం చదివి ఉత్తీర్ణులై అర్హత కలిగిన విద్యార్థులు వెబ్ సైట్ నందు చూడగలరు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ 28-2-2026 లోపల ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. ఒక్కొక్క దరఖాస్తు నుండి ఆరవ తరగతి దరఖాస్తు రుసుం ఫీజు రూ.50లు స్వీకరించబడును. పూర్తి వివరాల కొరకు సెల్ నెంబర్ 9416094165 సంప్రదించాలని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఇంటి పన్ను స్కానర్ ద్వారా చెల్లించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గతంలో ఇంటి పన్ను పంచాయతీ కార్యదర్శులు రసీదులు ఇస్తే నగదు చెల్లించే వాళ్ళని ఇప్పుడు అలా కాదని స్కాన్ ద్వారా చెల్లిస్తే డిజిటల్ అదరేటరు బిల్లు రసీదు అందిస్తారని డిఎల్‌పిఓ పద్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధి లోని కే.బిట్రగుంట గ్రామపంచాయతీ కార్యాలయం డిఎల్‌పిఓ పద్మ సందర్శించారు. అలాగే ఇంటి పనులు వేగవంతంగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు వారితోపాటు వెళ్లి ఇంటి పనులు స్కానర్ ద్వారా చెల్లించాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి షఫీ పాల్గొన్నారు.





# ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## వైద్యులపై రాజాబాబు ఆగ్రహం

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది పనితీరుపై వస్తున్న వరుస ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజబాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత మరియు సిబ్బంది హాజరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై ఆయన తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. వైద్యులు నిత్యం అందుబాటులో ఉండటం లేదని, నర్సులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఇకపై డాక్టర్లు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. సమయపాలన పాటించని పక్షంలో శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం పేదల కోసం ఉచితంగా మందులు సరఫరా చేస్తున్నప్పటికీ, రోగులను బయట మెడికల్ షాపులకు పంపడంపై కలెక్టర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం రోగులు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు.ఎవరైనా బయట మందులు కొనాలని ఒత్తిడి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే పూర్తిస్థాయి సేవలు అందించాలని, ప్రైవేట్ క్లినిక్లు లేదా ఆసుపత్రులు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని రాజబాబు స్పష్టం చేశారు. రోగులకు ఉత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎటువంటి అలసత్వాన్ని అంగీకరించబోమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ఎం.వి. కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.మారుతీరావు, ఆర్‌ఐ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు పట్టణంలో శనివారం ఇద్దరు మంత్రులు పర్యటిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మియావాకి ప్రాజెక్టును మంత్రులు ప్రారంభించనున్నారు. ఒకేసారి వందల మంది విద్యార్థులతో మొక్కలు నాటిస్తారు. కాగా ఆప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, మొక్కలను చూసి వివరాలు తెలుసుకున్నారు. స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రవికుమార్, సిబ్బందితో ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా టిడ్కో కాలనీ వద్ద సిసి రోడ్డు శంకుస్థాపన, తర్వాత ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. చివరిగా టిఆర్‌ఆర్ కాలేజీలో కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు..

## పోలీస్ సంక్షేమ సమాచార దీపిక, డైరీను పోలీసులకు అందజేసిన ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆవిష్కరించిన రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ – 2026 పోలీస్ సంక్షేమ సమాచార దీపికను శుక్రవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, పోలీస్ అధికారులు, సిబ్బందికి అందజేశారు. ఈ డైరీలో పోలీస్‌అధికారులు, సిబ్బందికి నిత్య విధుల నిర్వహణలో అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారం పొందు పరచడంపై ఎస్పీ హర్షం వ్యక్తం చేశారు. ఇది విధుల్లో ఉన్న పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండడంతో పాటు వారి పనితీరును మరింత సమర్ధవంతంగా చేయడంలో దోహదపడుతుందన్నారు. అలాగే పోలీస్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన సమాచార దీపిక సిబ్బందికి అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఈ డైరీలోని సమాచారాన్ని సమర్ధంగా వినియోగించుకుని తమ విధులను క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సీఐ జి. హాజరత్తయ్య (రాష్ట్ర జనరల్ సెక్రటరీ), ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఐటి కోర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్‌ఐ రమణ రెడ్డి, ఆర్ ఎస్సై తిరుపతిస్వామి(రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్), ఎస్పీ సీసీ నారాయణ, ఏఎస్‌ఐ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జేసి కల్పనాకుమారిని కలిసిన షేక్ రియాజ్ పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన కల్పనా కుమారిని ఒడా ఛైర్మన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జేసి ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలు ఇరువురు చర్చించుకున్నారు.

# ముమ్మరంగా కలెక్టరేట్‌లో నిర్మాణ పనులు

## పనులను పరిశీలించిన కలెక్టర్, జెసి శ్రీనివాసులు



సూర్య ప్రతినిధి, మార్కాపురం, మేజర్‌న్యూస్: కలెక్టరేట్లో చేపట్టిన నిర్మాణ పనులు దాదాపు ముగింపు స్థాయికి వచ్చాయని కలెక్టర్ రాజాబాబు చెప్పారు. ఈ ప్రాంగణంలో జరుగుతున్న పనులను జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. వివిధ సెక్షన్లకు గదుల కేటాయింపు గురించి కలెక్టరుకు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తుండడం వలన పనుల్లో ఘనసీయమైన పురోగతి వచ్చిందన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి తన ఛాంబర్‌లోనే కూర్చుని విధులు నిర్వహిస్తానని ప్రకటించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు కూడా కార్యాలయాలు ఏర్పరచుకొని వాటి చిరునామాలు కలెక్టర్ కార్యాలయానికి తెలియజేస్తున్నట్లు ఆయన వివరించారు. అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడం వల్ల ప్రజా సమస్యలు, ‘ మీకోసం ‘అర్జీలు సత్వరమే పరిష్కారం అవుతాయని చెప్పారు. ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, తహసిల్దార్ చిరంజీవి కూడా వారితో పాటు ఉన్నారు. దీనికి ముందుగా క్యాంపు కార్యాలయంలోకి కూడా కలెక్టర్ పూజలు చేసి ప్రవేశించారు.

# జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ 75 శాతం పూర్తి

## జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ 75 శాతం పూర్తి అయినట్లు జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు తెలియజేశారు. శుక్రవారం ఆయన ఛాంబర్‌లో చాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో ఓబులేసు మాట్లాడుతూ జిల్లాలో మ్యాపింగ్ సెప్టెంబర్ నుండి జరుగుతుందన్నారు. ఇప్పటికి 75 శాతం మ్యాపింగ్ పూర్తి అయ్యిందని, మిగతా 25 శాతం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. అలానే ఏప్రిల్ నుండి ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 60 రోజుల పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా రెండు, మూడు ఓట్లు తొలిగించడం జరుతుందని, దీని వలన నిజమైన ఓటర్లు ఓటర్లు మిగులుతారని, దొంగ ఓట్ల సమస్య పోతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా విడిపోయిన కారణంగా మార్కాపురం జిల్లా మీటింగ్ మార్కాపురం ఏర్పాటు చేస్తామని, ఒంగోలు జిల్లా మీటింగ్ ఒంగోలులో ఏర్పాటు ఏర్పాటు చెయ్యటం జరుగుతుందని తెలిపారు. అధికారులు వెంటనే జిల్లాలోని అన్ని నియోజకవర్గలలో చనిపోయిన వారి ఓట్లను గుర్తించి వెంటనే వారి ఓట్లను తొలిగించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకుడు దామరాజు క్రాంతికుమార్, ఒంగోలు ఆర్డీవో రాజ్యలక్ష్మి, యర్రగొండపాలెం ఈఆర్వో సత్యనారాయణ, అద్దంకి ఈఆర్వో జోతి కుమారి, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, జిల్లా వైసీపీ ఎలక్షన్ సెల్ రిప్రజెటీటివ్, కాంగ్రెస్ నాయకులు రసూల్, టిడిపి కొరారి నాగేశ్వరరావు, బీజేపీ గుర్రం సత్యం, బిఎస్పీ జిల్లా ఎలక్షన్ ఆఫీస్ నుండి ఉపేంద్ర, డిటి రాజశేఖర్ రెడ్డి, ఒంగోలు నుండి డిటి సలోమి, తదితరులు పాల్గొన్నారు.

# దుకాణాల పేర్లు తెలుగులో ఉండేలా చూడాలి

## ట్రంకు రోడ్డులో పర్యటించిన ఏపి సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని వ్యాపార సంస్థల నామ ఫలకాలు తెలుగులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఆంధ్ర సారస్వత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ గజల్ గాయకులు గజల్ శ్రీనివాస్ వ్యాపారస్తులను కోరారు. నగరంలోని ట్రంకు రోడ్‌లో దుకాణాలకు ఆంగ్లంలో దుకాణం పేరు ఉండటంతో గమనించి వాటి క్రింద తెలుగులో కూడా దుకాణం పేరు ఉండేలా ముద్రించాలని దుకాణాల యజమానులను కోరారు. వారికి విజ్ఞాపన పత్రాన్ని అందించి గులాబీ పువ్వులు అందజేశారు. 10 రోజుల వ్యవధిలో తెలుగు పేరు ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, ఆంధ్ర సారస్వత పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షులు మూడమంచు వెంకటేశ్వర్లు, బొమ్మరాజు భాస్కరశర్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## రాష్ట్రస్థాయి పోటీల్లో కొత్తపేట హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ – 14, 17, 19 విభాగంలో కబడ్డీ, బేస్ బాల్, హ్యాండ్ బాల్ తదితర పోటీల్లో 12మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ.సుభాషిణి తెలిపారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రీడాల్లోను రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతోపాటు వ్యాయామోపాధ్యాయుడు ప్రభాకర్‌కు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

## రామతీర్థంలో 'స్పర్శ'పై అవగాహన సదస్సు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: 'స్పర్శ' లేప్రసి పై అవగాహన కార్యక్రమములో భాగంగా చీమకుర్తి మండలంలోని రామతీర్థంలో వర్కర్స్ మరియు స్కూల్ పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రకాశం జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జనవరి 30. 2026 నుండి ఫిబ్రవరి 13 2026 వరకు జరుగునని తెలియపరిచారు.అలాగే వివక్షత ను అంతం చేసి వాళ్ళ గౌరవం కాపాడాలని తెలియపరిచారు.అలాగే ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పించాలని తెలిపారు. స్పర్శలేని రాగి రంగు మచ్చలు ఉండడం, చెమట పట్టకుండా మెరుస్తూ ఉండడం దీని లక్షణాలని అలాంటి ఉన్న యెడల వెంటనే సరైన చికిత్స తీసుకోవాలని లేకపోతే అవి శరీర భాగాలను పాడు చేసి అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు.కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మధుసూదన్‌తో పాటు, సి.హెచ్.ఓ.ప్రసాద్, సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ జీ.వెంకటరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి గెలాక్సీ, చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం, మల్లవరపు జాన్ మధుర సాహిత్య భారతి సంస్థల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్ అధ్యక్షత వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బాధిత దంపతులకు పోషణకై నెలవారి అందజేసే రూ 3000 అందజేశారు. బక్కిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలకు టీచర్ గ్రాంట్ కింద నెలవారీ రూ 4000 అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు వాచ్మెన్ గ్రాండ్ కింద నెలవారీ ఇచ్చే రూ 5000 అందజేశారు. చీమకుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ కు సీలింగ్ ఫ్యాన్లు, ఆల్ అవుట్‌లు అందజేశారు. బాలికల ఉన్నత పాఠశాల క్లాసులు గడియారాలను పంపిణీ చేశారు. కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్‌లు చలువాది బదరీ నారాయణ, నూనె వెంకటసుబ్రహ్మణ్యం, అధ్యక్ష కార్యదర్శులు చలువాది పార్థసారథి, ఎస్ అంజిరెడ్డి, డైరెక్టర్ చలువాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన గజల్ శ్రీనివాస్ గానం

### అక్కినేని వర్ధంతిలో ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గజల్ శ్రీనివాస్ గజల్ గానం ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. భార్య మీద పాడిన గజల్ ప్రేమ తత్వాన్ని తెలియజేయగా, అమ్మ, నాన్న మీద, మరణంపై పాడిన గజల్స్ ప్రేక్షకుల్ని కన్నీటి పర్యంతం చేసింది. మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం, భాష సౌందర్యం కలగలిపి గజిల్స్ వినిపించారు. అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో సివిఎన్ రీడింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన అక్కినేని వర్ధంతి వేడుకలలో ఆయన చేసిన గజల్ గానం ప్రేక్షకులని



అలరించింది. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్‌కి నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అవార్డు 2026ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నెక్ట్స్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ కె.మురళీధర్ రెడ్డి, కాకతీయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, ప్రముఖ పారిశ్రామిక వేత్త చలువాది బదరీ నారాయణ పాల్గొని అవార్డు ప్రదానం చేశారు. సంస్థ అధ్యక్షులు కళ్లగుంట కృష్ణయ్య, ప్రకాశంజిల్లా రచయిత సంఘ అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, అక్కినేని కళాపరిషత్ గౌరవాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కళ్లగుంట శ్రీనివాసరావు, తోట్టెం పూడి కృపారావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోం : డి.రమాదేవి

### పథకానికి రూ 2లక్షల కోట్లు కేటాయించాలి – బాపూజీ మార్కెట్ వద్ద సిపిఎం శ్రేణులు ప్రతిజ్ఞ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నో ఉద్యమాల ఫలితంగా సాధించిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం విబిజిఆర్ఎఎంజి పేరుతో నిర్వీర్యం చేస్తే సహించేది లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి స్పష్టం చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ఉద్యమం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద చేపట్టిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆమె



మాట్లాడారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడుతూ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పార్టీ నాయకులు, కార్యకర్తలచే మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి అందరితో కలసి పోరాడతామని ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నాయకులు గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, సయ్యద్ హనీఫ్, జివి కొండారెడ్డి, ఎం రమేష్, డి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, జె. జయంతి బాబు, బి. రఘురామ్, వి. బాలకోటయ్య, బంకా సుబ్బారావు, జి. బాలనాగయ్య,ఊసా వెంకటేశ్వర్లు, కెజి మస్తాన్, డికేఎం రఫీ, వి. ఆంజనేయులు, కె. మాల్యాద్రి, పిసి కేశవరావు, జి. రమేష్, కె. రమాదేవి, పి. కల్పన, ఉబ్బా ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి

### తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జెసి పి.శ్రీనివాసులు



తర్లుపాడు,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్(జేసీ) పి.శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, రెవిన్యూ సిబ్బందితో కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 'జీరో ఖాతాలు' సమావేశం అనంతరం జేసీ శ్రీనివాసులు మాట్లా డుతూ, మార్కాపురం జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా జీరో ఖాతాలు ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకడ్రైవ్, నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తర్లుపాడు మండలంలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామని అన్నారు. తర్లుపాడు మండలంలోని 28రెవిన్యూ,గ్రామాల్లోభూసమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

**సర్వే నంబర్లు: 1854 గాను భూమి విస్తీర్ణం:**

1723ఎకరాలుపై గణాంకాలకు సంబంధించి 'జీరో ఖాతాలు', 'ఇతరులు' అనే విభాగాల్లో ఉన్న భూములను రెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించను న్నారని జేసీ తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ కుండా, పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సిబ్బందిని జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సబ్ కలెక్టర్, శివరామ్ రెడ్డి, తహసీల్దార్ కేకే కిషోర్, కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీచరణ్, సీనియర్ అసిస్టెంట్, లక్ష్మిరెడ్డి, మండల సర్వేయర్ సురేష్, ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రామతీర్థంలో మహాశివరాత్రికి పనులు ప్రారంభం

### కోనేరులో వ్యర్థాలను తొలగించి, పరిశుభ్రమైన నీరు నింపిన వైనం

### శివరాత్రి ఏర్పాట్లపై తొలిసారిగా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరుం దిన రామతీర్థం పుణ్యక్షేత్రంలో మహా శివరాత్రికి పనులు ప్రారంభమయ్యాయి. మహిమగల కోనేరుగా చెప్పుకునే కోనేరు(విభూదిగుండము)లో వ్యర్థాలు (పాచి,మురుగునీటిని) తొలగించారు. పరిశుభ్రమైన నీటితో కోనేరు నింపేందుకు మోటర్లను వినియోగించారు. ఐదు రోజుల నుంచి శివరాత్రి పనులు



శరవేగంగా జరుగుతున్నాయి. రామతీర్థం దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి. రజని కుమారి, సిబ్బంది చక్రవర్తి పర్యవేక్షిస్తున్నారు. ఈసారి రామతీర్థం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రికి వేలాదిమంది భక్తులు రానుండటంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, మౌలిక వసతుల ఏర్పాటు చేసేందుకు మండల రెవెన్యూ కార్యాల యంలో తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య అధ్యక్షతన రెండు, మూడు రోజులలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్‌శాఖ, వైద్యఆరోగ్య శాఖ, శానిటేషన్ విభాగం, మండల పరిషత్ అధికారి, విద్యుత్ శాఖతో పాటుగా సామాజిక సత్రాల నిర్వాహకులు, తదితర శాఖలతో రెండు, మూడు రోజులలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరగనున్నట్లు సమాచారం. రామతీర్థంలో మహాశివ రాత్రి ఏర్పాట్ల కోసం కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహిం చటం ఇదే మొదటిసారి కావటం గమనార్హం.

# ఉత్తమ ఉద్యోగి సొంటి పూర్ణచంద్రరావుకు సన్మానం

రేపల్లె, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో కష్టపడి పనిచేసే సేవ చేసే వారికి అవార్డులు వాటి అంతట అవే వస్తాయని మండల సమాఖ్య ఏపీఎం గోపి అన్నారు శుక్రవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మోర్లవారి పాలెం క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా విధులు నివర్తిస్తున్న శొంఠి పూర్ణచంద్రరావు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా స్థానిక కార్యాలయంలో పూర్ణచంద్ర రావు ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఏపీఎం





గోపి మాట్లాడుతూ మహిళా రంగానికి విశిష్ట సేవలు అందించిన పూర్ణకు అవార్డు రావడం ఆనందదాయకమన్నారు ప్రతి ఒక్కరు తమ విధులను తాము సక్రమంగా నిర్వహిస్తూ వేరే వారికి ఆదర్శంగా ఉండాలని ఏపిఎం కోరారు. ఈ కార్యక్రమంలో మండలసమైక్య అధ్యక్షురాలు కవిత, సీ.సీ లు ఆనందు, సోమేశ్వరి, నూరన్నిసా, అకౌంటెంట్ ప్రసన్న, బాలకృష్ణ వి.వో.ఏ లు తిరుపతమ్మ,ఉమా, పద్మ,నాగలక్ష్మి, రమాదేవి, మౌనిక, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. వేమూరు మండలం కుచ్చులు పాడు గ్రామానికి చెందిన తులం శిరీష ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల 50వేల 344 చెక్కును, అదేవిధంగా కొల్లూరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన ఈమని పల్లవికి లక్ష 29వేల 348 రూపాయల చెక్కులను ఎల్ఓసి ద్వారా ఎమ్మెల్యే ఆనందబాబు అందజేశారు ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధితులు ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, మైనేని మురళీకృష్ణ,తుమాటి శ్యాంబాబులు ఉన్నారు.



## రవ్వవారం తిరునాళ్లకు ఏడు విద్యుత్తు ప్రభలు

దర్శి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా నూజెండ్ల మండలంలో రవ్వవారంలో ఫిబ్రవరి 1న కొండ గురునాథ స్వామి తిరుణాల మహోత్సవం జరగనుంది. ఈ తిరునాళ్లకు 7 విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దర్శి మండలంలోని శేషంవారిపాలెం గ్రామ టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేయనున్నట్లు తెలుగు తమ్ముళ్ల తెలిపారు. ముండ్లమూరు మండలంలోని కమ్మవారిపాలెంలో టిడిపి ఆధ్వర్యంలో ఒకటి, వైసిపి ఆధ్వర్యంలో ఒక్కొక్క ప్రభ, వేముల గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఒకటి వైసీపీ ఆధ్వర్యంలో ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. నూజెండ్ల మండలం తిమ్మాపురంలో టిడిపి ఆధ్వర్యంలో ఒకటి గాంధీనగర్‌లో వైసీపీ ఆధ్వర్యంలో ప్రభ ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతానికి ఏడు ప్రభలు ఖరారు అయినట్లు తెలియ వచ్చింది. కొండ గురునాథ స్వామి తిరునాళ్లకు టిడిపి ఆధ్వర్యంలో నాలుగు ప్రభలు, వైసిపి ఆధ్వర్యంలో మూడు ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. కమ్మవారిపాలెం టిడిపి ఆధ్వర్యంలో తడిక ప్రభ ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన 6 బోల్డ్ ప్రభలను ఆయా గ్రామాలకు చెందిన నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు.

# శరవేగంతో రోడ్డుకు మరమ్మతులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు - తాళ్లూరు ఆర్అండ్ బి రోడ్‌లో ఏడు సంవత్సరాల క్రితం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అప్పటినుండి మరమత్తులకు నోచుకోలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సమస్యను పాలకులు దృష్టికి తీసుకెళ్లిన స్పందించిన దాఖలాలు లేవు. వర్షాకాలంలో ప్రజలు వాహనచోదకులు ఆ రోడ్లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. సమస్యను దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి ప్రజలు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆమె సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయించారు. రోడ్డు మార్జిన్‌లో ఇరువైపులా రెండు అడుగుల మేర మట్టిని తీయించి కంకర తో నింపి పనులు నిర్వహిస్తున్నారు. ఆ కంకర్ ను రోడ్డు రోలర్ తో తొక్కించి వాటర్ క్యూరింగ్ పనులను నిర్వహిస్తున్నారు. క్యూరింగ్ అయిన వెంటనే తారు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఏడేళ్ల నుంచి పరిష్కారం కాని సమస్యకు డాక్టర్ లక్ష్మీ పరిష్కారం చూపారు. సమస్య తెలియజేసిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజాదర్బార్‌లో 70కిపైగా అర్జీల స్వీకరణ

చీరాల, మేజర్‌న్యూస్:ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోశుక్రవారం నిర్వహించారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చీరాలనియోజకవర్గఅధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్, పిఫోర్ సిబ్బంది నాయకులు ప్రజలనుంచి వినతుల అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్‌లో మొత్తం 70కిపైగా అర్జీలు అందగా, వాటిలో ఇంటి నిర్మాణాలు మరియు ఇంటి స్థలాలకోసం 30, పింఛన్లకు సంబంధించి 35, ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి, జనసేన నాయకులు, కూటమి నాయకులు మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## పడుకుమడుగు, చెంచుగూడెంలో ఉచిత వైద్య శిబిరం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల అటవీ శాఖ చింతల, దోర్నాల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని దోర్నాల అటవీశాఖ రేంజ్ పరిధిలోని పఋుకు మడుగు చెంచుగూడెంలో దోర్నాల ఎఫ్ఆర్ఓ హరి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 70 మంది రోగులకు బిపి, షుగర్, కంటి పరీక్షలు దంత పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. అందులో ఇద్దరికీ కంటి ఆపరేషన్ నిమిత్తం వారిని మెరుగైన ఆసుపత్రికి తీసుకువెళ్లనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ టి.నాగమల్లేశ్వరి చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, డాక్టర్ మౌనిక, డాక్టర్ కుసుమ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం చిలక చర్ల బీట్‌లోని నందిగూడెంలో ఫారెస్ట్ అధికారులు నిప్పుపట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోర్నాల ఎఫ్ఆర్ఓ ఎస్.హరి మాట్లాడుతూ అడవిలో నిప్పు పెట్టవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిసి చైర్‌పర్సన్ కొండయ్య, సభ్యులు ఫారెస్ట్ ఆఫీసర్లు, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



## షెడ్లను, గార్బేజ్ కలెక్షన్‌ను పరిశీలించిన డిపిఓ

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామపంచాయతీలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును మరియు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ను జిల్లా పంచాయతీ అధికారి ఎంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావుతో కలిసి నల్లగుంట్ల దగ్గర గల ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును, పరిసర ప్రాంతాలను, అందులోని తడి పొడి చెత్తను పరిశీలించి సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను, ఇక ముందు ఏ విధమైన చర్యలు చేపట్టాలో సూచించడం జరిగింది. అనంతరం గ్రామంలోని వీధుల్లో కలియ తిరుగుతూ అక్కడి ప్రజలకు ఐవిఆర్ఎస్ కాల్స్ డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌ను పరిశీలించి, ఇంటి పన్నులను చెల్లింపుకై క్యూఆర్ కోడ్లను వినియోగించాలని తెలియజే శారు. అలాగే ఇంటి పన్ను చెల్లించిన వారికి రసీదులను అందజేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులకు డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ పై అవగాహన కల్పిస్తూ పంచాయతీకి సంబంధించిన గ్రీన్ అంబాసిడర్‌లు వీధుల వెంట తిరిగి చెత్తను సేకరిస్తున్నారా లేదా అని ప్రజలని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రదీప్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గురునాథరెడ్డి, ఎంఆర్‌సి, స్థానిక పిడిఓ ఖాజా, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## కనిపించని బాలుడి ఆందోళనలో తల్లిదండ్రులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణం లోని వి.ఆర్.నగర్ ప్రాంతానికి చెందిన బందారు చినపోలయ్య కుమారు డు బందారు మనోహర్ అను 17సం వత్సరాల వయస్సు గల యువకుడు ఈనెల 21వ తేదీ నుండి కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వివరాలకు బందారు మనోహర్ పామూరులోని సెయింట్ మార్ఫ్ పాఠశాలలో పదవతరగతి చదువుతూ హాస్టలులో ఉంటున్నాడు. ఈ నెల 21వ తేది ఉదయం తొమ్మిదిగంటల ప్రాంతంలో పెన్ను కొరకు అనిచెప్పి హాస్టల్ నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో సెయింట్ మార్ఫ్ యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా తల్లిదండ్రులు బంధువులు వెతికినా కనిపించకపోవడంతో పామూరు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. బందారు మనోహర్ చామన ఛాయ కలిగి హాస్టల్ నుండి బయటకు వెళ్లినపుడు తెలుపు రంగు టీషర్టు నలుపురంగు ప్యాంట్ వేసు కున్నట్లు బంధువులు తెలిపారు. పదిరో జులు కావస్తున్నా తప్పిపోయిన బాలుడు ఆచూకీ దొరకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బాలుడు ఆచూకీ తెలిసిన యెడల పామూరు సిఐ 9121 1022 14, యస్ఐ 9121102215 ఫోన్ నెం బర్లకు సమాచారం ఇవ్వగలరని బంధువులు తెలిపారు.



## జాతీయ స్థాయిలో సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన ఇ.ఇ.ఇ. విభాగం విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఇటీవల నర్సరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జూబ్లియన్ 2025 జాతీయ స్థాయి పోటీల్లో 'ఎలక్ట్రో హాక్' విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. ఈ పోటీల్లో ఇ.ఇ.ఇ. విభాగం మూడో సంవత్సరం విద్యార్థులు యస్. రాజేష్, పి. శివ మణికంఠ, పి. మహేంద్ర రెడ్డిల బృందం పాల్గొని విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్లతో పాటు నగదు బహుమతులు అందజేశారని ఇ.ఇ.ఇ. విభాగాధిపతి డాక్టర్ యస్.వి.డి. అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: నారపుశెట్టి



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. చైర్మన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశం మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు. దర్శి మున్సిపాలిటీలో ఉన్న ప్రధానమైన మేజర్ కాలులను పూర్తి చేశామని, ఇటీవల వర్షాలకు తీవ్ర సమస్యగా ఉన్న జోక్ కాలువ పనులను కూడా చేపట్టామని అలానే మేజర్ కా లువల పుడికి తీత, మంచినీటి ట్యాంకులను శుభ్రపరచుట అలానే ఇప్పుడు వచ్చే సీజనల్ వ్యాధులు, ఫోగింగ్ చేయటం ప్రతి వార్డుల లో మురుగునీరు లేకుండా చూడాలని బ్లీచింగ్‌ను చల్లాలని ఆయన కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.




# ఒంగోలుకు విమానాశ్రయం

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రకాశం జిల్లాలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు కోసం అతి ముఖ్యమైన ముందడుగు పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒంగోలులో పెద్ద వ్యూహాత్మక ప్రాజెక్టును ముందుకు తీసుకువస్తున్నాయి. ఇది స్థానిక ప్రజలకు, వ్యాపారాలకు, ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే అవకాశాలను తెస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒంగోలుతో పాటు, కుప్పం, శ్రీకాకుళం ప్రాంతాల్లో విమానాశ్రయాల నిర్మాణానికి ప్రాథమిక అధ్యయనాలు పూర్తయ్యాయి.

## కేంద్రం గ్రీన్‌సిగ్నల్

కేంద్ర ప్రభుత్వం ఒంగోలు విమానాశ్రయం కోసం సానుకూల సూచనలు ఇచ్చి, భూ సేకరణకు రూ. 115.78 కోట్లు ఆమోదించింది. ఇది సుదీర్ఘకాలిక ప్రయత్నాల తర్వాత స్థానిక ప్రజలకు శుభవార్తగా నిలుస్తోంది.

## డీపీఆర్ పనులు వేగవంతం

1,086 ఎకరాల ప్రాజెక్ట్ కోసం డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారీకి గతంలోనే ప్రారంభం కాగా, భూమి సర్వే, ఇతర ప్రాథమిక పనులు జరుగుతున్నాయి. ఈ నివేదిక పూర్తయిన తర్వాత నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమవుతాయని అధికారిక వర్గాలు చెబుతున్నారు.

## విమానాశ్రయం ఏర్పాటు ద్వారా..

ఒంగోలుకు సమీపంలో విమానాశ్రయం నిర్మాణం అయితే స్థానికులు విజయవాడ, చెన్నై, హైదరాబాద్‌కు వెళ్ళి ప్రయాణించడం తగ్గుతుంది. సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయి. సాధారణ విమానాశ్రయ అభివృద్ధి సాధారణ ప్రయోజనం వంటి పథకాలు కూడా ప్రయాణాన్ని చవకగా వస్తాయి. అంతే కాదు కొత్త విమానాశ్రయం స్థానిక వ్యాపారాలకు, వాణిజ్య సేవలకు పెద్దగా అభివృద్ధి అవకాశాలను తెస్తుంది. విమానాశ్రయంతో పాటు రవాణా, హోటల్, సేవా రంగాల్లో కూడా ఉద్యోగాలు పెరుగుతాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఉడాన్ వంటి పథకాల ద్వారా చిన్న, మధ్యస్థ విమానాశ్రయాలు కూడా చౌకైన ధరకే కనెక్టివిటీ ఇస్తాయి, ఏది ప్రయాణికుల్ని లాభపరుస్తుంది. ఏఏఐ ఇప్పటికే కుప్పం, శ్రీకాకుళం, ఒంగోలు ప్రాంతాల్లో విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక అధ్యయనాలను పూర్తి చేసినట్లు కేంద్రమంత్రి మురళీధర్ మోహోల్ తెలిపారు. ఈ మూడు చోట్ల విమానాశ్రయాలు నిర్మించడానికి అవసరమైన భూమి అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్స్ విధానం కింద పౌర విమానయాన శాఖకు ప్రతిపాదనలు సమర్పించిందని ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.

# పర్చూరు నియోజకవర్గానికి అరుదైన రాష్ట్రస్థాయి గౌరవం

## ఏపి విత్తన ధృవీకరణ సంస్థ పాలకమండలిలో పర్చూరుకు స్థానం
## రాష్ట్ర డైరెక్టర్‌గా మాలెంపాటి సత్యనారాయణ నియామకం గర్వకారణం
## సత్యనారాయణకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. వ్యవసాయం అంటే కేవలం సాగు కాదుడనాణ్యమైన విత్తనం నుంచే రైతు భవితవ్యం మొదలవుతుంది. అలాంటి కీలకమైన విత్తన వ్యవస్థను నియంత్రించే రాష్ట్ర స్థాయి సంస్థలో పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం లభించడం అరుదైన ఘట్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ (AP State Seed Certification Authority APSSCA) పాలక మండలిలో విత్తన వినియోగ రైతుల ప్రతినిధిగా మాలెంపాటి సత్యనారాయణను ప్రభుత్వం నామినేట్ చేసింది. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ గురువారం జిఓఆర్‌టి నెంబర్ 67 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. APSSCA నియమావళి ప్రకారం రాష్ట్రస్థాయిలో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ



ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాపట్ల జిల్లా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన సత్యనారాయణకు అవకాశం లభించడం పర్చూరు నియోజక వర్గానికి అరుదైన గౌరవంగా నిలిచింది. రెండేళ్ల పాటు ఆయన పాలక మండలి సభ్యుడిగా కొనసాగనున్నారు. రాష్ట్రంలో విత్తనాల నాణ్యత, ధృవీకరణ, రైతులకు అందే విత్తనాల ప్రమాణాలను నిర్ణయించే కీలక సంస్థలో రైతు ప్రతినిధిగా (డైరెక్టర్‌గా) సత్యనారాయణ ఉండడం ద్వారా పర్చూరు రైతుల సమస్యలు నేరుగా ప్రభుత్వస్థాయిలో వ్యవసాయ శాఖ వేదికకు చేరనున్నాయి. విత్తన ధృవీకరణ సంస్థ పాలక మండలిలో పర్చూరు నియోజక వర్గానికి ప్రాతినిధ్యం లభించడం రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

### ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్‌గా మాలెంపాటి సత్యనారాయణకు ప్రత్యేకంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యత చేపట్టడం అభినందనీయమన్నారు. ఇది పర్చూరు నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా సత్యనారాయణ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.





# కనిగిరికి రైలొచ్చింది..

**మొదటి పేజీ తరువాయి** సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులకు ఎంతో ఉపయోగం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కనిగిరి రైల్వే స్టేషన్ వద్ద ప్రజల హాజరు తిరునాళ్లను తలపించేలా కనిపించింది. కుటుంబాలతో తరలివచ్చిన ప్రజలు, యువత, మహిళలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటూ చారిత్రాత్మక క్షణానికి సాక్షులయ్యారు. కనిగిరి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఈ రోజు ప్రజల హృదయాల్లో మరపురాని జ్ఞాపకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ ఉన్నతాధికారులు సిఆర్ఎస్ మాధవి, సిఏఓ రణధీర్ రెడ్డి, గుంటూరు డీఆర్ ఎం.సుధేష్ణసేన్, కాన్స్ట్రక్షన్ సీఈ నాగభూషణరావులను ఎమ్మెల్యే ఉగ్ర మర్యాదర్వకంగా కలిశారు.



# వైకాపాను వీడి 12 కుటుంబాలు తెదేపాలో చేరిక

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలం వెదుళ్ల చెరువు పంచాయతీలోని బాలవెంగన్నపల్లికి చెందిన 12 వైసిపి కుటుంబాలు తెదేపా చేరాయి. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి, మాజీ డీసీఎంస్ చైర్మన్ భీరం వెంకటేశ్వర్లు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి మీనిగ కాశయ్య, మండల తెలుగు రైతు అధ్యక్షులు కీసరి రమణా రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సంపతీ రాజ గోపాల్, నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు నల్లబోతుల నాగరాజు స్థానిక టీడీపీ నాయకులు అన్నెబోయిన వెంకటేశ్వర్లు, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలి

**మొదటి పేజీ తరువాయి** పాటు శరీర దారుఢ్యం కోసం క్రీడలు, సృజనాత్మకతను పెంపొందించడానికి సైన్స్ ఫేర్ నిర్వహించామన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి చేరుకోవటానికి మీ వంతు సహకారం అందించాలన్నారు. కొద్దిలో నీట్ సీట్ మిస్ అయిన విద్యార్థులకి విజయవాడలో 65 మందికి ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సింగరాయకొండ గురుకులలో 2 కోట్ల 25 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మూర్తి, గురుకుల జాయింట్ సెక్రటరీ రూపవతి, డిసిఓ జయ, నెల్లూరు డిసిఓ ప్రభావతి, డీడీ సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, డిఎంహెచ్ఓ టి.వెంకటేశ్వర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ జీవితం ఆదర్శనీయం

## జాతిపిత వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్‌లు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శాంతి, అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శపాయమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఒంగోలు గాంధీ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్.రియాజ్, డి.ఆర్.ఓ బి.చినఓబులేసులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్ముని పోరాట స్ఫూర్తి, గాంధేయ విలువలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.







# భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి** బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి మీడియాతో మాట్లాడుతూ జెసిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ప్రకాశం జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల అమలులో ఏవైనా సమస్యలు వుంటే సంబంధిత శాఖల అధికారులు స్వయంగా నా దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని వివరించారు. అనంతరం పలువురు జిల్లాస్థాయి అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి





కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం మరియు అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొడవలి వారిపాలెం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ మరియు అమరవీరుల చిత్రపటాలకు పూలదండలు వేసి భారత స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన సమరయోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. కొడవలి వారి పాలెం ఎంపీపీ పాఠశాల నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ ప్రసాద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కారంచేడు మండలంలోని దగ్గుబాడు మెయిన్ పాఠశాల నందు అమరవీరుల దినోత్సవం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి నాగమణి, జి రమేష్ రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కారంచేడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సరోజినీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ వారిని శాంతియుత ఉద్యమం ద్వారా ప్రారద్రోలి ఆ తదుపరి భారతీయుని చేతిలో బలి కావడం దురదృష్టకరమన్నారు కార్యక్ర మంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బాపూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలం నూతలపాడు పంచాయతీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ విన్నకోట సతీష్ పంచాయతీ అధికారులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ విన్నకోట సతీష్ మాట్లాడుతూ దేశం కోసం మహాత్మా గాంధీ చేసిన సేవలను స్మరించుకుంటూ సత్యం అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం సాధించిన బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన చూపిన మార్గంలో నడవడం మనం ఇచ్చే నిజమైన నివాళులని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయిల వసూలు చేయండి



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నుల బకాయిలను వెంటనే వసూలు చేయాలని మండల ఎంపీడీవో నేతాజీ అన్నారు. మండల వ్యాప్తంగా 15% మాత్రమే ఇంటి పన్నులు వసూలు అయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం మండలంలోని ప్రజలంతా తమ ఇంటి పన్నుల బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు ఎక్కడి నుండైనా ఎవరికి వారే స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా ఇంటి పన్నులను స్వయంగా చెల్లించవచ్చని తెలిపారు.



## మహాత్మాగాంధీకి బిజెపి నివాళులు

బాపట్ల, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బాపట్ల గడియార స్తంభం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి బాపట్ల బిజెపి పట్టణ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ మామిడి రమేష్ సీనియర్ బీజేపీ నాయకులు బాబు నాగేంద్ర, పెనుమచ్చ శ్రీనివాసరాజు,శర్మ, నక్కా పేరు రెడ్డి రూరల్ అధ్యక్షుడు, గుగ్గిలం శ్రీనివాస్, కోళ్లపూడి సీతారామాంజనేయ ప్రసాద్ (బుల్లిబాబు), నాళం నరేష్ తదితరులు పాల్గొని మహాత్మా గాంధీ కి ఘన నివాళులు అర్పించారు .

## 12వ పీఆర్‌సికి కమిషన్‌ను వెంటనే నియమించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఎస్టీయు రాష్ట్ర సంఘం ఉద్యమ కార్యాచరణ పిలుపు మేరకు కర్లపాలెం మండల ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో కర్లపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పి. ఆనందరావు అర్జి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 12 వ పీఆర్ సి కమిషన్‌ను వెంటనే నియమించాలని,ఐ ఆర్ ను తక్షణమే 30%ప్రకటించాలని, ఆర్థిక బకాయిలు 34000 కోట్లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి వై.గుడేరెంకయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉద్యోగ విరమణ అయిన వెంటనే బకాయిలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, కర్లపాలెం మండల అధ్యక్ష,కార్యదర్శిలు వై. గుదేరంకయ్య, ఓ. శ్రీనివాసరావు,గౌరవ అధ్యక్షులు పి. రామారావు, సి పి యస్ కన్వీనర్ వి శ్రీనివాసరావు, జిల్లా మహిళా కన్వీనర్ ఆదంబి, సంగీత బాబు, ఏసు రాజు, శ్రీనివాసరావు,మల్లిఖార్జున రెడ్డి, వీర జ్యోతి, వాణి, జశ్వంత లక్ష్మి, రామ్ చంద్, వెంకటేశ్వరరావు, అప్పారావు, అరోన్ రావు, నాంచారయ్య, ఆనందరావు, సుధీర్ బాబు, తిరుపతి వెంకయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్సి కమిటీ, 30శాతం ఐఆర్‌ను తక్షణమే ప్రకటించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్టియు దశల వారి కార్యక్రమాలులో భాగంగా కూటమి ప్రభుత్వ హామీలు అమలుపై బాపట్ల తహసీల్దార్ వినతి పత్రం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నియమించిన పిఆర్సి కమిటీ చైర్మన్ రాజీనామా చేసిన దరిమిలా 2024 జులై నుండి కొత్త 12వ పిఆర్సి అమలు కావలసి ఉన్న ఇంతవరకు ప్రభుత్వం పిఆర్సి కమిటీని నియమించలేదని కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పిఆర్సి కమిటీని నియమించలేదని తక్షణమే పిఆర్సి కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఉపాధ్యాయ వాణి కన్వీనర్ నూరుబాషా సుభాని, మండల గౌరవాధ్యక్షులు రత్నరాజు రాష్ట్ర కౌన్సిలర్ ఉదయ శంకర్ , అసోసియేట్ ప్రెసిడెంట్ గవిని శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి రావు, శ్యామ్ సుందర్ ,బాపట్ల టౌన్ అధ్యక్షులు ముక్తేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లు బుజ్జిబాబు, నారాయణమూర్తి, బి లక్ష్మీనారాయణ, పమిడి శ్రీనివాసరావు,సిపిఎస్ కన్వీనర్ బి ప్రసాద్ బాలకృష్ణ, మోహన్ రావు, సీనియర్ నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు చెల్లించాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం తహసిల్దార్ సిహెచ్ పద్మావతికి వినత పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టియు మండల శాఖ అధ్యక్షులు కరుకుట్ల కిరణ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ ఇంతవరకు పి ఆర్‌సికి కొత్త కమిటీని నియమించకపోవడం విచారకరమన్నారు. జూలై 12 నుండి కొత్త పిఆర్సి అమలు కావలసి ఉం డ టగా దానికి సంబంధించి ఇంతవరకు ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించలేకపోవటం ఉద్యోగస్తులకు అన్యాయం చేసినట్లేనన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 30% ఐ ఆర్ ను ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి సిగిరి శెట్టి వేణుగోపాల్ ఆర్థిక కార్యదర్శి ఎం మాణిక్యాలరావు జిల్లా కౌన్సిలర్లు మల్లెల వెంకట శ్రీనివాస రావు, షేక్ కరీముల్లా, కొడాలి జగన్ మోహన్రావు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ కలలు నిజం చేయాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని డి డి ఓ హెచ్ విజయలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మహాత్మాగాంధీ అశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ లు ఐనంపూడి శ్రీనివాసరావు, పద్మావతి, పంచా యతీ రాజ్ ఏ ఈ రమేష్, వ్యవసా యాధికారి సుమంత్ కుమార్,విద్యుత్ శాఖ ఏ ఇ దుర్గాప్రసాద్ ,సూపర్టెండెంట్ రజని తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా అమరవీరుల దినోత్సవం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ వర్ధంతి సంధర్భముగా అమర తీరుల దినోత్సవ వేడుకలు నిర్వహించామని యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు బండి. సుగుణమణి తెలియజేశారు. హైస్కూల్ ప్రాంగణంలోని ఆయన విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీకీ సిద్ధాంతాలు, ఆయన దేశ స్వాతంత్యం కొరకు పాటించిన అహింస మార్గం, సత్యాగ్రహం, ఆయన పాటించిన విలువలు ఆదర్శనీయమని కొనియడారు. ఆయన చూపిన అహింసా మార్గం ఆదర్శనీయమని, విద్యార్థులు అందరు గాంధీజీ సిద్ధాంతాలు పాటించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. జనవరి 30 న జరుపుకొనే యాంటీ లెప్రసీ డే గురించి, కుష్టువ్యాధి లక్షణాలు చికిత్స గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమలో ఉపాద్యాయులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు



## జాతీయ ఉపాధి హామీ పేరును మార్చవద్దు: సిపిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చవద్దని ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకి 700 రూపాయలు వేతనం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వమే గతంలో మాదిరిగా 90% నిధులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపటం భావ్యం కాదని తదితర డిమాండ్లతో ఉన్న పత్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పార్టీ కార్యకర్తలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడిపత్తుల అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగరాజు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు,సిపిఐ పార్టీ నాయకులు మామిడిబత్తుల వెంకటేశ్వరరావు, కీర్తి వెంకటేష్, ఫన్నీ అంజి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం MARKAPURAM మార్కాపురం BAPATLA బాపట్ల



## ఘనంగా బాపూజీ 78వ వర్ధంతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలో పలు గ్రామాలలో నిర్వహించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు తూనుగుంట్ల నాగభూషణం ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి ని నిర్వహించారు.స్థానిక రథం సెంటర్లో, ప్రభుత్వ వైద్యశాలలో నున్న మహాత్మా గాంధీ విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, రొట్టెలు,పండ్లు అందించారు.ఈ కార్యక్రమంలో వాసవి దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,వాసవి క్లబ్ సభ్యులు మెంటా సతీష్,చెన్నా వెంకటేశ్వరరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు, తూనుగుంట్ల శ్రీధర్,గ్రామ ఉపసర్పంచ్ బూర్లే రామ ప్రసాదు,వాసవి కుబేర వనిత అధ్యక్షురాలు పెనుగొండ నాగరాజ కుమారి,డాక్టర్ ముహిసిన తాజ్, వైద్యశాల సిహెచ్ఓ మంగరాజు బి,ఫార్మసిస్ట్ నాగ కన్యకా దేవి,ఆరోగ్య సిబ్బంది,ఆర్యవైశ్య నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## పౌర హక్కు ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించేందుకు హక్కు

పర్చూరు, మేజర్‌న్యూస్: పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా పర్చూరు ఇందిరా కాలనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పర్చూరు, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పౌర హక్కులు ప్రతి వ్యక్తి గౌరవంతో జీవించే హక్కును కలిగిస్తాయని జాతి మత లింగ భాష వర్గ భేదాలు తేడా లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవ. ప్రధాన లక్ష్యమని చరిత్రలో అనేక మంది మహానుభావులు పౌర హక్కుల కోసం పోరాడి సమాజంలో మార్పుకు బాట లు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో పర్చూరు వీఆర్వో శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అనంతలక్ష్మి సామేలు పంచాయతీ సెక్రెటరీ. ఏ మస్తాన్ రావు. తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెన్షన్ పంపిణీ: తాత ఏడుకొండలు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఒక్కరోజు ముందే పెన్షన్ ను అధికారులు అందిస్తున్నారు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 1 వ తేదీ ఆదివారం కావున జనవరి 31 వ తేది నే పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంటల, సచివాలయం సిబ్బంది తో పెన్షన్ పంపిణీ జరుగుతుంది అని ఆయన అన్నారు. అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ అందించాలని ఆయన కోరారు.



## మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల చిన్ని శాంతయ్య మనవడు సుధాకర్ రావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి లక్ష్మీ తులసమ్మ కుమారుడు చిన్ని శ్రీహరి రావు, కుటుంబ సభ్యులు కలసి మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులు 120 మందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. చిన్ని శ్రీహరి రావు కుటుంబ సభ్యులతో పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు ఉన్నారు.

# సంక్షేమ ఫలాలు అందించడంలో ఉద్యోగులు ముందుండాలి: ఆర్డీవో గ్లోరియా



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సేవలు అందించడంలో ప్రజల సంతృప్తి స్థాయి ని పెంచే విధంగా ఉద్యోగులు పనిచేయాలని బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా చెప్పారు. శుక్రవారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల కి చెందిన స్వర్ణ గ్రామం ఉద్యోగుల సమావేశం లో ఆర్డీవో పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు స్వర్ణ గ్రామం మండల అధికారి పల్నాటి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక పథకాలు అమలులో అవినీతి కి, అలసత్వానికి తావు లేకుండా పారదర్శకంగా సేవలందించి ప్రజల ప్రేమాభిమానాలు పొందాలని, విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి తో వుండే వారి పై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో గ్లోరియా తెలిపారు. బాపట్ల మండలం స్వర్ణ గ్రామం అధికారి పల్నాటి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో ఏకీకృత కుటుంబ సర్వే ని నిర్వహించి ప్రతి కుటుంబానికి ఉగాది నాటికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇస్తుందని కాబట్టి ఈ సర్వేను వేగవంతం చేయాలని చెప్పారు.సమావేశం లో బాపట్ల మండ లంలోని 21 స్వర్ణ గ్రామాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డును అపవిత్రం చేసిన దోషులను దేవుడే శిక్షించాలి




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్రీవారి లడ్డును అపవిత్రం చేసిన దోషులను దేవుడే శిక్షిస్తాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వైసిపి ప్రభుత్వం లో లడ్డును అపవిత్రం చేసినట్లు రుజువైన నేపథ్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని శుక్రవారం శుద్ధి చేశారు.ఈ సందర్భంగా మహిళలు, పురుషులు, భక్తులు తరలివచ్చి అమ్మవారి చెట్టు వద్ద నుండి శోభాయాత్రగా వాసవి మాత దేవాలయానికి గోవింద నామాలు చేస్తూ తరలివచ్చారు. దేవాలయం గాలిగోపురం మెట్లను పసుపు నీటితో శుద్ధి చేశారు. స్వామి వారి ఆలయాన్ని శుద్ధిచేసి పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం మండల ధర్మచారి బి. అరుణకుమారి,మాటూరు గృహలక్ష్మి, కోట సంధ్యారాణి, ఆత్మూరి భవాని, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా దేవాలయ ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ,వేల్పూరి శ్రీనివాసరావు,యడ్ల జయసీల రావు,డొక్కు శ్రీనివాసరావు,కంభం సుధీర్,లంక మురళి,ఆదిన బసవ పున్నయ్య,అన్వర్ అలీ,యార్లగడ్డ పాండురంగారావు,పున్నారావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నేడు జిల్లా జడ్జి ఆధ్వర్యంలో మాజీ సైనికులకు అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఆరవ అదనపు జిల్లా జడ్జి కె శ్యాం బాబు ఆధ్వర్యంలో మాజీ సైనికుల, కుటుంబ సభ్యుల కోసం శనివారం బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని మాజీ సైనికుల కార్యాలయం ఆవరణలో జరగబోవు న్యాయ అవగాహన సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు మరియు డి వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

## చిమ్మిరిబండలో పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలంలోని చిమ్మిరిబండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి ఎం సి హెచ్.వస్రామ్ నాయక్ పరిశీలించారు. గ్రామంలోని ఫౌండేషన్ పాఠశాలను సందర్శించి ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, సృజనాత్మకతను మరియు పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు, సృజనాత్మకత ఉన్నత స్థాయిలో ఉండటాన్ని గుర్తించి ఉపాధ్యాయురాలు నాగకుమారిని అభినందించారు. అనంతరం గ్రామంలోని యస్.వి.యం ఉన్నత పాఠశాల సందర్శించి పాఠశాలలోని మౌలిక వసతులు, పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించబడుతున్న 100 రోజుల ప్రణాళిక మరియు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అమలవుతున్న జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం గురించి వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ద్రోణాదుల పాఠశాల కాంప్లెక్స్ చైర్మన్ జే.పోతురాజు మరియు సిఆర్పి జి.రమేష్ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో ప్రత్యేక శానిటేషన్

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. కట్ట కింద పాలెం 18 వ వార్డులో జరుగుతున్న పనులను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు పరిశీలించారు. 15 మంది సిబ్బందిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మురుగు కాలువల అంచున ఉన్న చిల్ల చెట్లు తొలగింపు, కాలువలలో పేరుకు పోయిన మురుగు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాజీ ఉన్నారు.

## కమిషనర్‌కు అంబేద్కర్ చిత్రపటం బహుకరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు మున్సిపాలిటీ కార్యాలయంలో గిద్దలూరు మున్సిపాలిటీ కమిషనర్ ఈ.రమణ బాబుని గిద్దలూరు మాల ఉద్యోగులు జేఏసీ నాయ కులు, మాల మహానాడు అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి భారత రాజ్యాంగ శిల్పి డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా మాల ఉద్యోగుల సంక్షేమం, వారి హక్కులు, ఉద్యోగ భద్రతకు సంబంధించిన అంశాలపై కమిషనర్‌తో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. మాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు, కమిటీ మెంబర్లు, మాల ఉద్యోగులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా జేఏసీ సభ్యులు జి.శామ్యూల్ రాజు, పి.కృపారాక్షన్, పి.ప్రతాపు, ప్రకాశం, మార్కాపురం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ఎం. సాయి, గిద్దలూరు మాల మహానాడు అధ్యక్షులు పరదేశి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు లుక్కు రమేష్, సిహెచ్. రాబర్ట్, టెంట్ హౌస్ దాస్, అలాగే ఎం.నెమలిగుండం, ఎం.యేసు రత్నం, ఎం.సురేష్, సిహెచ్.చంద్రశేఖర్, జి.యోహాన్ రాజ్, జి.ఓబులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రై సైకిల్స్ అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ట్రై సైకిల్స్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. వరూధిని ఆధ్వర్యంలో 26 గ్రామ పంచాయతీలకు పంపిణీ చేయడం జరిగింది. ట్రై సైకిల్స్ తో పాటు ఒక్కొక్క గ్రామానికి 5 డస్ట్ బిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మరియు క్లాస్ మిత్రాలు పాల్గొన్నారు.

# జాతిపితకు టిడిపి నాయకుల నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం భారత రాజ్యాంగం పంచాయితీ వ్యవస్థను రూపొందించిందని, సత్యం, అహింస, త్యాగాలతో భారతదేశ స్వాతంత్ర్యానికి నాయకత్వం వహించిన మహనీయుడు, ప్రపంచానికి శాంతి సందేశం ప్రబోధించిన జాతిపిత మహాత్మా గాంధీ అని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గాంధీజీ ఆశయాలను పంచాయితీలలో అమలు చేస్తూ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తుందని, గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేశావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, 11వ వార్డు కౌన్సిలర్ లోక్కురమేష్, పట్టణ ఉపాధ్యక్షులు పందిటి రజిని బాబు, టీడీపీ సీనియర్ నాయకులు గుంటక కొండయ్య, పార్లమెంట్ నాయకులు గుర్రం దానియేలు, బోయిలపల్లి కిషోర్, ఓబిలిబోయిన వెంకటయ్య, తిరుమలరెడ్డి, మోడిగారి క్రిష్ణ, ఎలిశెట్టి వెంకటప్ప, సురేష్ (బిల్డర్), గులాం గోవింద్, మహబూబ్ బాషా, చిలకల రమణ, సంపత్ కుమార్ రెడ్డి, గిద్దలూరు మద్దిలేటి, బద్రి బాషా, దూదేకుల దస్తగిరి, గర్రె సాయినాథ్, నర్సింహ మూర్తి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.




## చీరాలలో మహాత్మాగాంధీ వర్ధంతి

చీరాల, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాలతో చీరాల పట్టణంలోని నల్ల గాంధీ, తెల్ల గాంధీ మరియు మున్సిపల్ కార్యాలయంలో విగ్రహం, చిత్రపటాలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. సత్యం, అహింసలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వాతంత్య్రం సాధించిన గాంధీ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతి ఐక్యత, సమగ్రత కోసం గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం వంటి గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## స్పర్శ, లెప్రసిపై అవగాహన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామ సచివాలయంలో ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో స్పర్శ లేప్రసిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టువ్యాధిపై వివక్షతను అంతం చేయడం, గౌరవంను కాపాడదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దార్థ, ఆరోగ్య సిబ్బంది, ఎం ఎల్ పి హెచ్, సచివాలయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కాలనీలను పంచాయతీలుగా చేయండి



యద్దనపూడి, మేజర్‌న్యూస్: అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షుడు మైలా చిన్న నాగేశ్వరరావు మండలంలోని ఎస్. సి ఎస్. టి కాలనీలను పంచాయతీలుగా చేయాలని కోరుతూయద్దనపూడి తాసిల్దార్ రవికుమార్ కు శుక్రవారం అర్జీ ఇచ్చారు. అనంతరం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఎస్.ఎస్. టి కాలనీలు అభివృద్ధి చాలా దుర్భరంగా ఉన్నాయని వాటి అభివృద్ధిని పట్టించుకున్ననాధుడే లేడన్నారు. 79 సంవత్సరాల క్రితం స్వాతంత్య్రము నప్పటికీ ఆ కాలనీలు అభివృద్ధి చెందలేదని అన్నారు. కాలనీలను పంచాయతీలుగా చేసినప్పటికీ ఏ పార్టీకి కూడా ఇబ్బంది ఉండదని ఆ పంచాయతీలో కూడా అన్ని పార్టీల్లో పార్టీలు ఉంటాయన్నారు. యద్దనపూడి మండలంలో 200 ఓట్లు కలిగినటువంటి గ్రామాలు పంచాయతీలుగా ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కనుక ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై ఆలోచించే ప్రభుత్వానికి నివేద నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. 200,300 ఓట్లు ఉన్నఎస్సీ, ఎస్టీ కాలనీలను పంచాయతీలుగా చేస్తే కనీసం తమ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని ఇతర వ్యక్తులుతమ కాలనీల అభివృద్ధి పట్టించుకోవడంలేదని అన్నారు.



## పసుమర్తి వారిపాలెంలో పొలంబడి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: శత్రు పురుగులు మిత్ర పురుగుల నిష్పత్తి తెలుసుకోవాల్సిన బాధ్యత రైతు సోదరులందరిపై ఉందని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు అన్నారు. నిజాంపట్నం పంచాయతీ పసుమర్తి వారిపాలెం లో శుక్రవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ విచ్చలవిడి రసాయన పురుగు మందులు వాడకం వలన మిత్ర పురుగులైన పంటలకు మేలు చేసే కందిరీగ, తూనీగ, సాలీడు, అక్షింతల పురుగులు నశించి పోతాయని పురుగులను రసాయనాలు బదులు వేప గింజలు కషాయాలు వాడితే మిత్ర పురుగులు వృద్ధి చెందుతాయని తద్వారా శత్రు పురుగుల లార్వాలను అవి తినుట వలన పురుగు మదులు వాడకం తగ్గించుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల కో-ఆర్డినేటర్ శ్రీమతి ఏమినేని శివకుమారి, ఏఈఓ ప్రేమ్ కుమార్, వి ఏ ఏ అజయ్ గోపి, రైతులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన అద్దంకి నాయకులు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ను విజయవాడ లోని ఆఫీసులో అద్దంకి నియోజకవర్గ బీజేపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అద్దంకి నియోజకవర్గం గురించి మాధవ్ పలు సూచనలు చేశారు. దిశా దశ నిర్దేశం చేసి ఉన్నారు. వాటి గురించి రేపు త్వరలో రాబోవు మునిసిపల్ ఎన్నికల గాని పంచాయతీ లోకల్ బాడీ గాని గెలవాలని వారి యొక్క సూచనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పరుచూరి శ్రీనివాసరావు, జాగర్లమూడి యలమందరావు, రేగుల రామాంజనేయులు, మంచోళ్ళ లక్ష్మీ సుబ్రహ్మణ్యం, షేక్ కాలేషా బాబు విరాట్ తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రూ.1.06 కోట్లతో విద్యుత్తు వ్యవస్థ ఆధునీకరణ



కొరిశపాడు, మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో కొరిశపాడు మండలం పి. గుడిపాడు గ్రామంలో రూ.1.06 కోట్ల నిధులతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. గత ఏడాది నవంబర్ 28న మంత్రి గ్రామాన్ని సందర్శించినప్పుడు, గ్రామస్తులు విద్యుత్ అంతరాయాలు మరియు శిథిలావస్థకు చేరిన లైన్ల గురించి ఆయనతో మొరపెట్టుకున్నారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి, సమస్యను పరిష్కరించాలని ఈతం నల్లూరి మస్తాన్ రావును ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు గ్రామంలో పాత స్తంభాలను తొలగించి కొత్తగా 355 విద్యుత్ స్తంభాలను, నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. అలాగే నిరంతర త్రీఫేస్ సంఫరా కోసం రెండు 100 కే వీ ఏ, ఒక 63 కే వీ ఏ ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తైన సందర్భంగా శుక్రవారం ఎస్.సి. కాలనీలో ఈతం మస్తాన్ రావు గ్రామ తెదేపా నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు కొట్టే రవీంద్ర, మందా నాగేశ్వరావు, అద్దంకి డీఈఈ ఎం. దామోదరం, ఏఈ ఎం. శ్రీనివాస రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. తమ గ్రామంలో ఏళ్లనాటి విద్యుత్ సమస్యను పరిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



మార్టూరు, మేజర్ న్యూస్: ప్రపంచానికి అహింస, సత్యాగ్రహం సిద్ధాంతాలను అందించిన జాతిపిత మహాత్మా గాంధీ మార్టూరు గ్రామంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మండల భవనం నందు మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్య్రం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మార్టూరు మండల ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## బాపూజీకి బిజెపి నాయకుల నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు అసెంబ్లీ గిద్దలూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణము లో ముండ్లపాడు బస్టాండ్ లో ఉన్న బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళి లర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.చంద్ర మోహన్, బాదుల్ల, రంగ స్వామి దేవ స్థానం బోర్డు మెంబెర్ కొప్పుల నరసింహులు, మునగ నూరి రామకృష్ణ, జనార్ధన్, భూపని సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నివారణపై అవగాహన




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహిస్తున్న 'స్పర్శ' కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కూచినపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ గౌతమి వైద్య సిబ్బందితో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టువ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలు, భయాలు తొలగించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించే ఎండీటీ మందులతో కుష్టువ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే శాశ్వత వికలాంగతలను నివారించవచ్చన్నారు. చర్మంపై తెలుపు లేదా ఎరుపు రంగు మచ్చలు కనిపించడం, మచ్చలపై స్పర్శ లేకపోవడం, చేతులు-కాళ్లు మొద్దుబారడం వంటి లక్షణాలు కుష్టువ్యాధికి సూచనలని తెలిపారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కుష్టువ్యాధిగ్రస్తులను అంటరాని వారిగా చూడరాదని, వారికి గౌరవం కల్పించాల్సిన బాధ్యత సమాజానిదన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. సూపర్వైజర్లు మురళి, సాంబశివరావు, పీహెచ్ఎన్ లక్ష్మి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మహాత్మా గాంధీ అని ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయుల మేనిఫెస్టోను అమలు చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన1) 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు,2) 30శాతం మధ్యంతర భృతి 3) సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు 4) డిఏల బకాయిల విడుదల 5) పెన్షనర్ల బకాయిలు చెల్లించుట మొదలగు హామీల అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వెలిగండ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపవరపు శ్రీనివాసులు రెడ్డి, ఎర్రజర్ల శేషయ్య, ఆర్థిక కార్యదర్శి మడతల రామకృష్ణారెడ్డి, మండల మహిళా కన్వీనర్ నరాల సుబ్బమ్మ, రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డ తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రాజా, సిపిఎస్ మండల కన్వీనర్ షరీఫ్, ఆధ్వర్యంలో ఎస్టియు వెలిగండ్ల మండల నాయకులు బీవీ రవణమ్మ, అనంతలక్ష్మి, శాంతి, కిషోర్ దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాశి విశ్వనాథ్ రెడ్డి,బాలచంద్రారెడ్డి వెలిగండ్ల డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులును కలిసి వినతి పత్రం సమర్పించారు.

## మండలస్థాయి అధికారులతో జెడ్పీ సీఈఓ సమీక్ష



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రంగాలకు సంబంధించి మండల స్థాయి అధికారులతో జిల్లా పరిషత్ సీఈవో బి.చిరంజీవి సమీక్ష నిర్వహించారు. యుపిఎస్ సర్వే, అక్షర ఆంధ్ర, తాగునీరు తదితర వాటిపై సీఈఓ చిరంజీవి అధికారులతో సమీక్ష నిర్వహించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి వేడుకల్లో భాగంగా గాంధీజీ చిత్రపటానికి జడ్పీ సీఈఓ. చిరంజీవి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఆర్డబ్ల్యూఎస్. అసిస్టెంట్ ఇంజనీర్.బి. మధుసూదన్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో అరుణ్ కుమారి, డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్.) రవికుమార్, మండల పరిషత్ ఏవో ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన ఇంచార్జ్ ఎంపీడీఓ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దేవరపాలెం లో శుక్రవారం సమగ్ర కుటుంబ సర్వేను చీమకుర్తి ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సమగ్ర కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ ఉద్యోగులను ఇంచార్జ్ ఎంపీడీవో వజ్జా శ్రీనివాసరావు ఆదేశించారు. సర్వేలో సచివాలయ ఉద్యోగులు డిజిటల్ అసిస్టెంట్ నాగలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.వి.భాస్కర్, మహిళా పోలీస్ పి.లావణ్య, మత్స్యశాఖ ఎలిషా తదితరులు ఉన్నారు.

## ఇంటికి సర్వేను పరిశీలించిన డీఈవో శ్రీనివాసరావు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను డివిఎల్‌డిఓ కల్లి శ్రీనివాసరావు శుక్రవారం వెలిగండ్ల మండలం హుస్సేన్ పురం, మొగులూరు, వెలిగండ్ల సచివాలయం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని గ్రామాలు సందర్శించి సచివాలయ సిబ్బంది చేస్తున్న సర్వే ఎలా జరుగుతుంది అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకొని సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్ రాజు, పిడిఓ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భూసమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి

**తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జెసి పి.శ్రీనివాసులు**



తర్లుపాడు,మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్(జేసీ) పి.శ్రీనివాసులు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, రెవిన్యూ సిబ్బందితో కీలక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా 'జీరో ఖాతాలు' సమావేశం అనంతరం జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ, మార్కాపురం జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా జీరో ఖాతాలు ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీటిని పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకడ్రైవ్, నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తర్లుపాడు మండలంలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామని అన్నారు. తర్లుపాడు మండలంలోని 28రెవిన్యూ,గ్రామాల్లోభూసమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.

**సర్వే నంబర్లు: 1854 గాను భూమి విస్తీర్ణం:** 1723ఎకరాలుపై గణాంకాలకు సంబంధించి 'జీరో ఖాతాలు', 'ఇతరులు' అనే విభాగాల్లో ఉన్న భూములను రెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించను న్నారని జేసీ తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించ కుండా, పార దర్శకంగా పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సిబ్బందిని జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సబ్ కలెక్టర్, శివరామ్ రెడ్డి, తహసీల్దార్ కేకే కిషోర్, కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీచరణ్, సీనియర్ అసిస్టెంట్, లక్ష్మిరెడ్డి, మండల సర్వేయర్ సురేష్, ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రామతీర్థంలో మహాశివరాత్రికి పనులు ప్రారంభం

**కోనేరులో వ్యర్థాలను తొలగించి, పరిశుభ్రమైన నీరు నింపిన వైనం**

**శివరాత్రి ఏర్పాట్లపై తొలిసారిగా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కాశీగా పేరుంది న రామతీర్థం పుణ్యక్షేత్రంలో మహా శివరాత్రికి పనులు ప్రారంభమయ్యాయి. మహిమగల కోనేరుగా చెప్పుకునే కోనేరు(విభూదిగుండము)లో వ్యర్థాలు (పాచి,మురుగునీటిని) తొలగించారు. పరిశుభ్రమైన నీటితో కోనేరు నింపేందుకు మోటర్లను వినియోగించారు. ఐదు రోజుల నుంచి శివరాత్రి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రామతీర్థం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి డి. రజని కుమారి, సిబ్బంది చక్రవర్తి పర్యవేక్షిస్తున్నారు. ఈసారి రామతీర్థం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రికి వేలాదిమంది భక్తులు రానుండటంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, మౌలిక వసతుల ఏర్పాటు చేసేందుకు మండల రెవెన్యూ కార్యాల యంలో తహసీల్దార్ ఆర్.బ్రహ్మయ్య అధ్యక్షతన రెండు, మూడు రోజులలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్‌శాఖ, వైద్యఆరోగ్య శాఖ, శానిటేషన్ విభాగం, మండల పరిషత్ అధికారి, విద్యుత్ శాఖతో పాటుగా సామాజిక సత్రాల నిర్వాహకులు, తదితర శాఖలతో రెండు, మూడు రోజులలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరగనున్నట్లు సమాచారం.రామతీర్థంలో మహాశివ రాత్రి ఏర్పాట్ల కోసం కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించటం ఇదే మొదటిసారి కావటం గమనార్హం.

# ఇంటి పన్ను నూరు శాతం వసూళ్లు వేగవంతం చేయండి

**పంచాయతీ కార్యదర్శుల సమీక్షలో డిపిఓ**



కొమరోలు, మేజర్‌న్యూస్: ఇంటి పన్నులు అన్ని గ్రామ పంచాయతీలలో 100శాతం చేరే దానికి వేగవంతం చేయాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పిడిఓలకు ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు అధ్యక్షత వహించారు. అనంతరం డిపిఓ పంచాయతీల వారీగా ఒక్కొక్క పిడిఓను స్వర్ణ గ్రామపంచాయతీ, ఇంటి పన్నుల వసూలు, స్వామిత్వ, ఐవీఆర్ఎస్ అవగాహన, డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్‌తో పాటు ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న అన్ని రకాల సర్వేలు, సంక్షేమ పథకాల గురించి ఒక్కొక్కరిగా సమీక్షించడం జరిగింది. ప్రతి పథకం, సర్వేలలో మండలాన్ని జిల్లాలో ముందు పది స్థానాలలో ఉండేలా సిబ్బంది పని చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న, సక్రమంగా పనులు చేయకపోయినా శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రధానంగా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉన్నందున పిడిఓలు అందరూ సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని, పై అధికారులు చెప్పిన పనులను ఎప్పటికప్పుడు నిర్దేశించిన సమయానికి పూర్తి చేసి జాగ్రత్తగా బాధ్యతలు నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో అన్ని గ్రామ పంచాయతీల పిడిఓలు పాల్గొన్నారు.



## విద్యార్థినికి వైద్యం కోసం ఆర్థికసహాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ పేద కుటుంబానికి శివం ఫౌండేషన్ అండగా నిలిచింది. కె.వి పాలెం గ్రామానికి చెందిన గానుగపాటి సత్యవాణి... డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. ఇటీవల తన ఎడమ కాలు మోకాలు వద్ద రక్తం గడ్డ కట్టి కాలు మొత్తంవాపుగా తయారయింది. దీంతో ఆ పేద విద్యార్థిని తల్లిదండ్రులు సహాయం చేయమని శివం ఫౌండేషన్ ను ఆశ్రయించారు. శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి స్పందించి ఆ పేద కుటుంబానికి తమ వంతు సహాయం కింద వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వాణిశ్రీ త్వరగా కోలుకొని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాటిబండ్ల బిక్షాలు, కర్ల ప్రసాద్, నాగరాజు,తిరుమల,ఏసుబాబు, హరికృష్ణ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 విజేత అర్షద్‌కు ఘన సన్మానం



పొదిలి, మేజర్‌న్యూస్: ఇటీవల విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఎంపికైన పట్టణానికి చెందిన అర్షద్‌ను పలువురు ప్రముఖులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం అర్షద్ నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన సాధించిన విజయాన్ని అభినందిస్తూ శాలువా కప్పి, స్వీట్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మరియు ఏఎంసీ ఛైర్మన్ డాక్టర్ ఇమామ్‌ని మాట్లాడుతూ పట్టుదలతో శ్రమించి అర్షద్ గ్రూప్-2లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గర్వకారణమని కొనియాడారు. ఉన్నత లక్ష్యంతో చదివితే ఆశించిన ఫలితాలు తప్పక వస్తాయని, అర్షద్ విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తినిస్తుందని వారు పేర్కొన్నారు. అభినందన కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి, 12వ వార్డు టిడిపి యువ నాయకులు షేక్ మౌలాలి, వాకా సుబ్బారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, స్థానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని అర్షద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తమ కుమారుడిని అభినందించడానికి వచ్చిన ప్రముఖులకు అర్షద్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ రహదారి వెంబడి సర్వీసు రోడ్డు నిర్మించాలి




చీరాల, మేజర్‌న్యూస్: కెజిబివి, ఏపి మోడల్ స్కూలు వద్ద జాతీయ రహదారికి అనుబంధంగా సర్వీసు రోడ్డు నిర్మించాలని కోరుతూ ఏపి జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు దమ్ము విజయభాస్కర్ కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశం సందర్భంగా కలెక్టర్‌ను కలిసి ఆ ప్రాంతంలో సమస్యను వివరించారు. వాడరేవు, పిడుగురాళ్ల 167ఎ జాతీయ రహదారి నిర్మాణంలో ఉన్నదని, ఈపాటికే వాడరేవు నుండి చీరాల పట్టణం రైలు పట్టాల వరకు రోడ్డు నిర్మాణం పూర్తయినదని తెలిపారు. రైల్వే వంతెన పూర్తి కావాల్సి ఉన్నది. ఈ రోడ్డు వెంబడి ఒంగోలు, కత్తిపూడి జాతీయ రహదారిని వాడరేవు, పిడుగురాళ్ల రహదారి దాటే చోట నిర్మించిన వంతనకు సమీపంలో అనేక విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం, ఎపి మోడల్ స్కూల్, భవిత దివ్యాంగుల ఫిజియోథెరఫీ సెంటర్ వంటి విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఈ విద్యార్థుల రాకపోకలు సాగించేందుకు నేరుగా జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ ఇచ్చిన మార్గం భవిష్యత్తులో అత్యంత ప్రమాదకరం అయ్యే పరిస్థితి ఉందని వివరించారు. ఈ రహదారిపై వచ్చే వాహనాలు గంటకు 100కిలో మీటర్లకన్నా ఎక్కువ వేగంతో వస్తుంటాయని తెలిపారు. ప్రస్తుతం రోడ్డు అసంపూర్తిగా ఉన్నందున పెద్దగా ట్రాఫిక్ మొదలు కాలేదని, రోడ్డు పూర్తయిన తర్వాత ఈ రోడ్డులో వచ్చే వాహనాలు ఎక్కువగా బీచ్‌లో వినోదం కోసం వచ్చే వాళ్లే ఎక్కువ మంది ఉంటారని తెలిపారు. వారి వాహనాలు ఎలాంటి వేగంతో ఉంటాయో అర్థం చేసుకోగలరని కోరారు. ఇక్కడ విద్యార్థులు నేరుగా బైపాస్ రోడ్డుపైకి రావడం అంటే అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఆయా పాఠశాలల వద్దనుండి ఫ్లైఓవర్ వద్ద ఉన్న సర్వీసు రోడ్డులో కలిసే విధంగా జాతీయ రహదారి వెంబడి మరో సర్వీసు రోడ్డు నిర్మాణం చేయడం ద్వారా భవిష్యత్తు ప్రమాదాలు నివారించగలరని కోరడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో చీరాల నుండి అక్రిడేషన్ కమిటీలో ప్రాతినిధ్యం వహించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి కాటి కాటి కమలాకర్ రావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి కావూరి రాజేష్ ఉన్నారు.



## గాంధీజీ వర్ధంతి సందర్భంగా నివాళులు

వేటపాలెం, మేజర్‌న్యూస్ : దేశానికి స్వాతంత్ర్యాన్ని, ప్రపంచానికి అహింసా మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వేటపాలెం మండలం పంచాయతీ కార్యాలయ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతురాజు, వేటపాలెం మండల మహిళా అధ్యక్షురాలు బుర్ర కవితతో పాటు గాయత్రి, దుర్గా మల్లేశ్వరి, మస్తాన్, పార్థసారథి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే గాంధీజీ వేటపాలెం సందర్శించి ఇక్కడి గ్రంథాలయ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన విషయాన్ని వక్తలు గుర్తు చేశారు. గాంధీజీ ఆదర్శాలను నేటి యువత ఆచరణలో పెట్టాలని వారు కోరారు.




## చెడు అలవాట్లను జయిస్తేనే లక్ష్యాన్ని చేరుకోగలం: ఎస్పై రాజ్యలక్ష్మి

చీరాల, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సి) ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ, ఉపాధి నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం చీరాల పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వన్‌టౌన్ ఎస్సై జి.రాజ్యలక్ష్మి యువత వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని హెచ్చరించారు. జిల్లా ఎంప్లాయిమెంట్ యంగ్ ప్రొఫెషనల్ ఈ.హారిక సౌగంధి మాట్లాడుతూ జాబ్ మేళాల ద్వారా ప్రైవేటు రంగంలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. యువత ఎంప్లాయిమెంట్, ఎన్‌సీఎస్ పోర్టల్స్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ




రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సమాజంలో కూడా మాదకద్రవ్యాల చెడు ప్రభావాన్ని యువతకు అవగాహన కల్పించాలని ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య సూచించారు శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పట్టణంలో ఇలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్మెంట్ ( ఈగల్) ద్వారా కళాశాల నుండి రేపల్లె తాలూకా కార్యాలయం వరకు మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు. ర్యాలీలో ఎన్.సి.సి క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించే నినాదాలు, బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రసంగాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎమ్ దాసు, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డా. ఎమ్ బజ్జీబాబు, ఎన్ సి సి ఏయన్‌ఓ కే. బాలగు రవయ్య, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎమ్ నరసయ్య, సీనియర్ అధ్యాపకులు డా. ఏ. గం గాధరరావు, ఏ. కోటేశ్వరరావు, బి. కోటేశ్వ రరావు, డా.వివి రవీంద్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పర్చూరు నియోజకవర్గానికి మరో అరుదైన గౌరవం



కారంచేడు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గానికి రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. వ్యవసాయానికి కీలకమైన విత్తన వ్యవస్థను నియంత్రించే రాష్ట్ర స్థాయి సంస్థలో పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం లభించడం అరుదైన ఘట్టంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ (AP State Seed Certification Authority APSSCA) పాలక మండలిలో విత్తన వినియోగ రైతుల ప్రతినిధిగా మాలెంపాటి సత్యనారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రస్థాయిలో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి రాజశేఖర్ ఉత్తర్ విలువలు జారీ చేశారు. పర్చూరు నియోజకవర్గము నుండి కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాలెంపాటి సత్యనారాయణకు అవకాశం లభించింది. ఈ సందర్భంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాలెంపాటి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు కుటుంబానికి చెందిన వ్యక్తికి రాష్ట్రస్థాయి బాధ్యత రావడం అభినందనీయమని ఇది పర్చూరు నియోజకవర్గానికి దక్కిన గౌరవం అని అన్నారు. ఈ సందర్భంగా కారంచేడు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మాలెం పాటి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపారు.




## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: బాల్య వివాహాల నిర్మూలనకు అధికారుల తోపాటు ప్రజలందరూ కృషి చేయాలని మోపర్రు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం మోపర్రు అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది ఈ సమావేశంలో సూపర్వైజర్ ఫజరున్నీసా మాట్లాడుతూ బాల్య వివాహాలు చతుర్థి నేరమన్నారు బాలికలకు విద్యతో పాటు చట్టపైన చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత,ఉష,లీలావతి,రాజకుమారి, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.




## బాల్యవివాహాలపై అవగాహన : అమృతవాణి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల్య వివాహాల పై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్న మనీ వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి తెలిపారు. శుక్రవారం బాల్య వివాహాలపై పెరవలి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు లోపు వివాహాలు చేయరాదన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వం జీవో నెంబర్ 30 31 39 తో ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పద్మావతి పద్మజ రాజ్యలక్ష్మి పూర్ణ కుమారి ఆదిశేషమ్మ విజయ శైలజ మాధవి సరోజిని మరియమ్మ తల్లులు పాల్గొన్నారు.




## డ్వాక్రా మహిళలకు ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించండి

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు మండలం వెలుగు కార్యాలయం లో శుక్రవారం జరిగిన మైక్రో ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్స్ సి ఆర్ పి ల సమీక్ష సమావేశానికి డి. ఆర్. డి. ఏ - వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ బి .సింగయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సి ఆర్ పి నెలల్లో ఒక్కొక్కరు 30 మంది ఎంటర్ ప్రెన్యూర్ లను గుర్తించి వారికి కావలసిన ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందించి వారి కుటుంబాలు ఆర్థిక స్థిరత్వం కలిగించాలని, వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ తోపాటు కావలసిన శిక్షణలకు అవగాహన కల్పించాలని ,అదేవిధంగా కొత్త జీవనోపాదులను గుర్తించి ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా పనిచేయాలని 10 మంది సి ఆర్ పి లు 300 మందికి జీవనోపాదులు కల్పించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జీవనోపాదు, కె. రవీంద్ర , రవి కుమార్ ,ఎపి యమ్ కె రామకృష్ణ, సి ఆర్ పి లు తదితరు లు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు



పర్చూరు మేజర్‌న్యూస్ : మండలంలోని ఉప్పుటూరు గ్రామములో ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యుడు దాసరి చంద్రశేఖర్ ప్రజలకి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి లెప్రసీ అనేది మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని, ఇది చర్మం, నరాలు మరియు శ్వాసనాళాలపై ప్రభావం చూపే దీర్ఘకాలిక వ్యాధని, స్పర్శ కోల్పోవడం (తిమ్మిరి), చర్మంపై రంగు మారిన మచ్చలు, కండరాల బలహీనత, ముక్కు దిబ్బడ మరియు చర్మం మందమవ్వడం వంటివి దీని ప్రధాన లక్షణాలని, ఈ లక్షణాలు ఉంటే వైద్యుని సంప్రదించి వ్యాధి నిర్ధారణకు రావాలని, కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని, మరియు ముందుగా గుర్తించి చికిత్స చేయడం చాలా ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీల వెంకట రామకృష్ణ, ఎమ్మెల్యే హెచ్ పి శృతి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు జరపటం చట్టరీత్యా నేరమని పల్లెకోన సెక్టార్ సూపర్వైజర్ సునీత అన్నారు. శుక్రవారం వరికుటివారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో సునీత మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజలందరూ అధికారులకు సహాయపడాలన్నారు. బాలికలకు విద్యతోపాటు చట్టపరమైన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. బాలికల భద్రత కేవలం తల్లిదండ్రులకే కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

# రవాణా నిబంధనలు తప్పక పాటించాలి: జేసి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రవాణాశాఖ సూచించిన నిబంధనలను తప్పక పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ కల్పనా కుమారి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా ప్రకాశం, మార్కాపురం ఉమ్మడి జిల్లాల ప్రజా రవాణాధికారి జీ. సత్య నారాయణ అధ్యక్షతన ఒంగోలు డిపిటివో కార్యాలయం నందు నిర్వహించిన ముగింపు సభకు ముఖ్య అతిథిగా ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారితో పాటు నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి, డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ సుశీల, నెల్లూరు జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్ అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా రెండు జిల్లాల పరిధిలో ఉన్న 7 డిపోల నుండి సిబ్బంది పాల్గొన్నారు. పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి జరిగిన కార్యక్రమంలో




జోనల్ చైర్మన్ మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా ఏపిఎస్ఆర్‌టిసి డ్రైవర్ల భాద్యత గురించి, ప్రమాదాల నివారణకు ఏపిఎస్ఆర్‌టిసి తీసుకుంటున్న చర్యల గురించి, రెస్ట్ రూముల్లో సౌకర్యాల కల్పన గురించి తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. జిల్లా జాయింట్ కలెక్టరు కల్పనా



కుమారి మాట్లాడుతూ ఆర్టీసి సిబ్బంది ప్రవర్తన గురించి, రవాణా రంగంలో వారి అంకిత భావం గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చివరిగా రెండు జిల్లాల పరిధిలోని 7 డిపోలలో ఎక్కువ కాలం ప్రమాద రహిత విధులు నిర్వహించిన డ్రైవర్లను శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రం, మొమెంటో అందచేశారు.



## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినీ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు, ఎలక్ట్రిక్ కరెంట్ షాట్ సర్క్యూట్స్, అపార్ట్మెంట్స్‌లో డొమెస్టిక్ గ్యాస్ వల్ల ఇంటిలో జరిగే అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి, అవి సంభవించినప్పుడు మనం తీసుకోవలసిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలకు గురైన వారిని ఎలా రక్షించాలో, అగ్ని ప్రమాదాలను అరికట్టే విధానం కన్నులకు కట్టినట్టు ప్రదర్శించి చూపించారు. విద్యార్థిని విద్యార్థులు కూడా ఎంతో ఆసక్తితో ఈ యొక్క ప్రదర్శనను చూసి అగ్ని ప్రమాదాల నుండి ఎలా తప్పించుకోవాలో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ జాలయ్య ఆంజనేయులు, సురేంద్రబాబు, యేసు బాబు, మీరావాలి, బ్రహ్మయ్య, ప్రిన్సిపల్ జగదీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంగోలులో త్రిబుల్ ఐటిని కొనసాగించాలి

### త్రిబుల్ ఐటి విద్యార్థులతో కలిసి విద్యార్థి జేఏసి ఆందోళన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో త్రిబుల్ ఐటీని కొనసాగించాలని విద్యార్థి జేఏసి రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. త్రిబుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ గుప్తా కార్యాలయాన్ని ముట్టడించారు. త్రిబుల్ ఐటీ విద్యార్థులు బయటకు వచ్చి ఐటీ డైరెక్టర్ గుప్తా విద్యార్థులు పెద్ద ఎత్తున ఒంగోలులోనే కొనసాగుతాం త్రిబుల్ ఐటీ ఒంగోలులోనే ఉండాలి కావాలి అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులు వాళ్ళ అభిప్రాయాన్ని కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని త్రిబుల్ ఐటీ డైరెక్టర్ గుప్తా తెలిపారు. ఏబీవీపీ విద్యార్థి నాయకులు విద్యార్థికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన జేఏసీ ఉపాధ్యక్షులు కొమ్ము రాజీవ్, ఈస్టర్ సూర్య, త్రిబుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి ముందస్తు పదవీ విరమణ సన్మానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పిల్లిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నాగేశ్వరరావు శనివారం పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా ముందస్తుగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిలో అనేకమంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దిన నాగేశ్వరరావు ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శం అని శేషజీవితంలో నాగేశ్వరరావు దంపతులు ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా ఉండాలని తెలిపి ఘనంగా సత్కరించి ముందస్తు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత నాగేశ్వరరావు దంపతులు,ఎంఇఓ ప్రసాదరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 31వ్ శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్‌పర్సన్ జి.రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, తప్పనిసరిగా హాజరు కావాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య కోరారు.

## ఇంటి పన్నులు చెల్లించకపోతే నోటీసులు - కోర్టు చర్యలు

### - పంచాయతీ కార్యదర్శి అరవింద -

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు గ్రామపంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాలుగా ఇంటి పన్నులు బకాయిలుగా ఉన్న ఇంటి యజమానులపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులు ఆదేశించారని ఈ క్రమంలో బకాయి పన్నులు చెల్లించని ఇంటి యజమానులకు నోటీసులు ఇచ్చి అవసరమైతే కోర్టుకు పంపాలని జిల్లా అధికారులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అరవింద తెలిపారు. ఇంటి పన్నులు పంచాయతీ అభివృద్ధికి ప్రాణం అని రోడ్లు, డ్రైనేజ్, వీధీ దీపాలు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు పన్నులే ఆధారం అన్నారు. అందుకే ప్రతి ఇంటి యజమాని తన బాధ్యతగా పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. బకాయిల జాబితాలు సిద్ధం చేసి నోటీసుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఇంకా పన్నులు చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు, కోర్టు కేసులు తప్పవు అని తెలిపారు. ఇంటి యజమానులు వెంటనే తమ ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పంచాయతీ కార్యదర్శి అరవింద తెలిపారు.

## గాంధీజీకి నివాళులర్పించిన పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యాగ్రహం, అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకులను ఎదురించి ప్రజలను సంఘటితం చేసి స్వరాజ్యం సాధించడంలో గాంధీజీ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 30న గాంధీజీ వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని గాంధీజీ అహింస సిద్ధాంతం నేటి తరానికి కూడా మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, దర్శి ఏడుకొండలు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, తడికమళ్ళ సుబ్బారావు, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, జగదాభి రమణమ్మ, మస్తాన్ బి, సిద్ధవటం తిరుపతయ్య, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నూతన చట్టాలపై ఎస్ఐ కె.కమలాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఊళ్ళగల్లు గ్రామ ప్రజలకు నూతన చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన, డ్రైవింగ్ లైసెన్స్ లేక పోయిన, వాహనాలకు సరైన పత్రాలు లేక పోయిన పెంచిన జరిమానాలు విధించునున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

పొదిలి, మేజర్‌న్యూస్: దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మా ర్గంలో పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి నగర పంచాయతీ కమిషనర్ ఏ. మారుతీరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సత్యం, అహింస వంటి విలువలతో ప్రపంచానికే దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా మనమంతా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ తో పాటు కార్యాలయ సిబ్బంది గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో నగర పంచాయతీ వివిధ విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఒకటో నంబర్ సచివాలయంలో

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల సెక్రటరీ కె. శ్రీను, పోలేరమ్మ గుడి చైర్మన్ ఎం. శ్రీను, ఏఎంసి డైరెక్టర్ ఎస్. శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మెరీనా గాంధీ తన జీవితకాలంలో కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల చూపిన అపారమైన ప్రేమను, వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు మండలవ్యాప్తంగా కుష్టు వ్యాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. వివక్షను అంతం చేద్దాం గౌరవాన్ని కాపాడదాం అనే ప్రధాన నినాదంతో సచివాలయ సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. వ్యాధిగ్రస్తులను సామాజికంగా దూరం పెట్టకుండా, వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు విజయ, రాణి, ఎమ్మెల్యే హెచ్ పి సుప్రజ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు కృషి చేయండి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రమాదాల నివారణలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం కలెక్టరేట్ లో శుక్రవారం జరిగింది. ప్రమా దాల నివారణకు 78 ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించామని కలెక్టర్ చెప్పారు. ఆ ప్రాంతాలలో ప్రమాదాల నివారపై ప్రత్యేక దృష్టి సారించా మన్నారు. వాహన ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే ఈడర్ యాప్ లో ప్రమాద వివరాలను నమోదు చేయాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులకు సహాయపడే వారిని రహ్ వీర్ లుగా గుర్తించి రూ.25 వేలు ఆర్థిక బహుమతి ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరారు. రహదారి భద్రతకు అధికారులు సమన్వయంతో పని



చేయాలని, రహదారి ప్రమాదాల లను అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. పోలీస్, రవాణా, రహదారులు భవనాల శాఖల ఇంజినీరింగ్, అయితే ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్ లైన్ యాప్ లో ప్రమాదాలను నమోదు చేయాలన్నారు. ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత నెలరోజుల్లో 14 మంది మృతిచెందగా పదిమంది మరణపాయ స్థితిలో ఉన్నారన్నారు. మరో 18 మంది క్షతగాత్రులయ్యారని వివరించారు. ఈ సంఖ్య పూర్తిగా తగ్గేలా అధికారులంతా కలిసికట్టుగా పని చేయాలని పలు సూచనలు చేశారు.రహదారి ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు సహాయపడే వారికి చట్ట ప్రకారం రక్షణ కల్పించాలని కలెక్టర్ చెప్పారు. వారిని ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురిచేయరాదని పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రతా మాసోత్సవాలలో రవాణా శాఖ నిర్వహించిన కార్యక్రమాలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ జి.రామాంజనేయులు, జిల్లా రవాణాశాఖ అధికారి టి.కె.పరంధామరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, పి ఆర్ డిఈ ఎన్.రాజన్ బాబు, మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డి, ఆర్ అండ్ బి డిఈ అరుణకుమారి, జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకుల ఆధ్వర్యంలో త్రిపురాంతకం తాహసిల్దార్ కృష్ణమోహన్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు మార్కాపురం జాన్ శామ్యూల్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా జాన్ శామ్యూల్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 30న తహసీల్దార్లకు, ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టర్ల కార్యాలయంలో వినతి పత్రాలు అందించడం జరుగుతుంది అన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి. 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిల వివరాలు పే స్లిప్‌లో తెలిపి వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలి అన్నారు. సిపిఎస్ రద్దు అంశంపై వెంటనే నిర్ణయం తీసుకొని పాత పెన్షన్ విధానం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 మేరకు 2004 సెప్టెంబర్ క్కు మునుపు నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర విభాగాలలో నియమించబడిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని సత్వరం అమలు చేయాలి అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ చేసిన మరుసటి రోజునే పెన్షన్ సౌలభ్యాలు చెల్లించాలి అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించవలసిన 4 డి.ఏలను వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిస్కరించపోతే వెంటనే ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, రాప్ అధ్యక్షులు శామ్యూల్, ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, మండల ఉపాధ్యక్షులు నాగేశ్వరావు, మండల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ మునీర్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పశు రైతుల కోసం నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని డిజిపేట పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కె.అగ్రహారం పంచాయతీ పరిధిలో ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం పశుసంవర్ధకశాఖ ద్వారా పశురైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు అందులో భాగంగా ఉచిత పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా పశురైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు వివరించి అనంతరం పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా టీకాలు, మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, పశు, వైద్య సిబ్బంది, స్థానిక పశు, జీవ పోషకులు, నాయకులు పాల్గొన్నారు.



## నందనవనంలో ఉచిత పశు వైద్య శిబిరం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం క్యాంపు వైద్య సిబ్బంది శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెంచికల రామకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని పంచాయతీలోని పాడి రైతులు ఈ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశిం కొప్పు సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు పెన్నా గురవయ్య, గంధం బాలకోటయ్య, గంధం నాగయ్య, ఎస్కే బొంత కమల్, రైతులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరు చేస్తాం: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



ప్రభుత్వ జి ఓ ప్రకారం బాపట్ల జిల్లాలో అర్హత కలిగిన మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డి ఆర్ ఓ .జి.గంగాధర్‌గౌడ్ తో కలసి 2026-27 రెండు సంవత్సరాలకు అక్రిడేషన్లను మంజూరు కు సంబంధించి జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ (డి.ఎం.ఎ.సి )తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ 84 జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఐ అండ్ పి ఆర్ ) డిపార్ట్‌మెంట్ తేది.19.08.2025 జారీ చేయడం జరిగింది. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ జిఓ ప్రకారం కమిటీ నిబంధనలు మేరకు అర్హతలు కలిగిన పాత్రికే యులకు అక్రిడిటేషన్లు ఇవ్వాల ని నిర్ణయించి నట్టు కలెక్టర్ తెలిపారు. నిబం ధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికి అక్రి డేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే కమిటీలో నిర్ణయం తీసు కున్న మీడియా సంస్థలకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి అక్రిడేషన్లు మంజూరుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ మరియు డిఐపిఆర్‌ఓ పి.వెంకట రమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు రాంబాబు, విజయ భాస్కర్, కమలాకర్, నారాయణ రావు, నరసింహ రావు, శివకుమార్, వెంకట కోటేశ్వర, రాజేష్, శ్రీనివాస్ రావు, సి.వెంకటరావు, డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ, , హౌసింగ్ పి.డి. వెంకటేశ్వర్ రావు, ఆర్టీసీ, కార్మిక శాఖ అధికారులు మరియు సమాచార శాఖ, ఏ పి ఆర్ ఓ.సురేష్, సీనియర్ సహాయకులు మహేష్, టైపిస్టు నిర్మలదేవి తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని త్రాగునీటి వనరులు, రక్షిత పథకాలలో నీటి నాణ్యత పరిశీలించి వాటి బాగుగు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం జలరక్ష మాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పురపాలకసంఘం పరిధిలోని పాతకూచిపూడిపల్లి, మాచవరంలలోని నీటి ట్యాంక్ లను శుభ్ర పరిచారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలో గల నీటి సరఫరా ట్యాంకులను పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వంటి కార్యక్రమాలను ఫిబ్రవరి నెల సేఫ్ వాట ర్ మంత్ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. శుద్ధి చేయని భూగర్భజలాన్ని తాగడానికి లేదా వంట కార్యక లాపాలకు వినియోగించ వద్దని తెలిపారు. అవసరమైతే స్నానము, ఇతర గృహ అవస రాలకు మాత్రమే ఉపయోగించాలని సూచిం చారు. కనిగిరి ఆర్.డబ్ల్యు,ఎస్ కార్యాలయంలోని సిపిడబ్ల్యు, ఎస్ స్కీం, బోర్ వెల్స్ ప్రాంతాలను సందర్శించి నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిం చారు. ఇంజనీరింగ్ విభాగానికి అవసరమైన మరమ్మతులు, ట్యాంకుల శుభ్రపరిచే పనులు, పైప్ లీకేజీల సరిదిద్దే పనులను తక్షణం చేప ట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. కనిగిరి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, కౌన్సి లర్లు, కూటమి నాయకులు, పుర ప్రజలు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని కోరా రు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వ రరావు, మునిసిపల్ సిబ్బంది, సచివా లయ ఎమినిటి సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## సూరేపల్లి డ్రైన్‌లో పడి వ్యక్తి మృతి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: డ్రైన్ లో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన భట్టిప్రోలు మండలంలో చోటు చేసుకుంది.శుక్రవారం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పల్లెకోన కు చెందిన ఒడుగు గోపాలరావు(55)గురువారం చేపలు పట్టడానికి వెళ్లి ఇంటికి రాలేదన్నారు. అతని కుటుంబీకులు చుట్టుపక్కల వెతకగా కనిపించలేదన్నారు. శుక్రవారం ఉదయం సూరే పల్లి డ్రైన్ లో శవమై కనిపించాడన్నారు.భార్య సుందరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## బొప్పాయి, పుచ్చ పంటలను సందర్శించిన ఉధ్యాన శాఖ అధికారి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వర్ధినేనివారిపాలెం గ్రామంలో రైతులు సాగు చేసిన బొప్పాయి పంటలను ఉజ్వల శాఖాధికారి డి.సంధ్య పరిశీలించారు. బొప్పాయిలో ఆకుముడుత వైరస్ ఎక్కువగా ఉందని రైతులకు సూచించారు. ఈ వైరస్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు చేశారు. వావిలేటిపాడులో రైతులు సాగు చేసిన పుచ్చకాయ తోటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.



## అగ్నిప్రమాద బాధితులకు సాయం

కర్లపాలెం, మేజర్ న్యూస్: అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవడం అభినందనీయమని టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయిన నరసింహారావు కుటుంబంకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష బియ్యం,నగదు అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,టీడీపీ సీనియర్ నాయకులు మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష, షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ దుబాయిలో గాంధీ వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: దుబాయ్, కలంకౌంటర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా దుబాయ్ ఇంటర్నేషనల్ 601 డిస్టిక్ ఎన్నారై కార్యాలయము నందు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో దుబాయిలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన జీవితాన్ని ఫణంగాపెట్టి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ, అటువంటి మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని దేవకి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాసరావు, సెక్రెటరీ దర్శి శ్రీనివాసులు, మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు,601 ఎన్నారై వైయస్ గవర్నర్ బోలుసా వివేకానంద, ఎన్నారై వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉప్పల హనుమంతు, గోపవరపు గురునాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొని గాంధీకి ఘన నివాళులర్పించారు. ముందుగా అహింసావాది మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ప్రపంచానికి అహింస, సత్యం అనే గొప్ప ఆయుధాలను పరిచయం చేసిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. నేటి యువత గాంధీ ఆశయాలను అలవర్చుకుని, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఆయన చేసిన పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, ఆ మహనీయుడిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పాల్గొన్నారు.



## పదోతరగతి విద్యార్థినులకు పరీక్షా సామగ్రి పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తి తిరుపాలు పదవ తరగతి చదువుతున్న 42 మంది విద్యార్థినులకు ఫ్యాడ్స్, పెన్నులు ప్రిన్సిపల్ అంజమ్మ వైస్ ప్రిన్సిపల్ ఇందిరా సుహాసిని చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అంజమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ వంతు సహాయం చేయాలని ఆలోచనలతో మన పాఠశాలను ఎంచుకుని ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన కత్తి తిరిపాలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చెందాలంటే దాతల సహకారం ఎంతైనా అవసరమని అనాన్నరు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బంక కారితే నిర్లక్ష్యం వద్దు

- ఫైటోప్తీరా శిలీంద్రాలే బంక తెగులుకు అసలు కారణం
- బంక కనిపించగానే మొదటి రోజే చికిత్స తప్పనిసరి
- 15 రోజుల్లో ప్రోటోకాల్ పూర్తి చేస్తే మొక్కకు పూర్తి రక్షణ
- వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్





పామూరు, మేజర్‌న్యూస్: బంక కారితే నిర్లక్ష్యం వద్దు అదే బత్తాయి మొక్కలకు పెద్ద ప్రమాదంగా మారుతుందని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ స్పష్టం చేశారు. బత్తాయి తోటలకై కనిపిస్తున్న బంక తెగులపై మేజర్ న్యూస్ తో ముచ్చటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ మాట్లాడుతూ బత్తాయి, నిమ్మ జాతి తోటల్లో కనిపించే బంక తెగులు ఫైటోప్తీరా వర్గానికి చెందిన శిలీంద్రాల వల్ల సంక్రమిస్తుందని ఈ శిలీంద్రాలు గాలి, నీరు, జంతువుల ద్వారా మొక్క శరీరంలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. ముఖ్యంగా మొక్క ప్రధాన కాండానికి గాయాలు కావడం సాగునీరు అందించే సమయంలో కొమ్మలకు దెబ్బలు తగలడం కొమ్మలు కత్తిరించిన అనంతరం తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వంటివి ఈ తెగులు వేగంగా వ్యాపించేందుకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. మొక్క ప్రధాన కాండం కొమ్మలు లేదా కాయల కింద భాగంలో బంక కారుతున్నట్లు గమనించిన వెంటనే మొదటి రోజే చికిత్స ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. బంక కారే ప్రదేశాన్ని పదునైన కత్తితో స్వల్పంగా గోకి శుభ్రం చేసి రాగి ఆధారిత శిలీంద్రనాశిని బ్లైటాక్స్ తో పాటు క్లోరోపైరిఫాస్ 20 శాతం ద్రావణాన్ని కలిపి పేస్ట్‌లా తయారు చేసి ఆ ప్రాంతానికి పట్టించాలన్నారు. గుబురులోని ఒకటి లేదా రెండు కొమ్మలకు బంక కారుతున్నట్లయితే బంక ఉన్న చోటు నుంచి రెండు సెంటీమీటర్లు కిందకు కట్ చేసి వ్యాధి సోకిన కొమ్మలను తోటకు దూరంగా తీసుకెళ్లి కాల్చివేయడం అత్యవసరమన్నారు. మూడో రోజు మొక్క ప్రధాన కాండంపై బంక కారే ప్రాంతంలో డైఫెనాకోనజోల్ 25 శాతం ద్రావణాన్ని లీటరు నీటికి 0.5 నుంచి 1 మిల్లీలీటర్ మోతాదులో పిచికారీ చేయాలని తెలిపారు. ఆరవ రోజు లీటరు నీటికి మాంకోజెబ్ 64 శాతం ం మెటాలాక్సిల్ 8 శాతం పొడి మందు 2 గ్రాములు మొక్క పెరుగుదల నియంత్రణ మందు 1 మిల్లీలీటర్ మొక్క పెరుగుదల ప్రోత్సాహక ద్రావణం 2 మిల్లీలీటర్లు కలిపి మొత్తం 35 లీటర్ల ద్రావణాన్ని తయారు చేసి అందులో 10 లీటర్లు మొక్క ప్రధాన కాండం దగ్గరగా మిగిలిన 25 లీటర్లు మొక్క పాదులో వేపించాల్సి ఉంటుందన్నారు. పదో రోజు మరోసారి లీటరు నీటికి సైమోక్సానిల్ 8 శాతం ం మాంకోజెబ్ 64 శాతం పొడి మందు 2 గ్రాములు, ఎఫ్--4 ఫార్ములా 2 మిల్లీలీటర్లు మొక్క పెరుగుదల ప్రోత్సాహకాలు 2 మిల్లీలీటర్లు పెరుగుదల నియంత్రణ మందు 1 మిల్లీలీటర్ కలిపి మొత్తం 35 లీటర్ల ద్రావణాన్ని మొక్క పాదులో వేపించాలని సూచించారు. బంక తెగులు సోకిన మొక్కలకు మొదటి రోజు నుంచి పదిహేను రోజుల లోపు ఈ ప్రోటోకాల్ పూర్తిగా అమలు చేస్తేనే ఆశించిన ఫలితం కనిపిస్తుందని ఆలస్యం చేస్తే తెగులు కాండం అంతటా వ్యాపించి మొక్క పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని డాక్టర్ ఆర్ఎస్ఎస్ తెలిపారు తెలిపారు. శాస్త్రీయంగా దశలవారీగా ఈ చికిత్స చేపడితే బత్తాయి తోటలు తప్పకుండా రక్షించబడతాన్నారు. బత్తాయి, నిమ్మ తోటలు సాగు చేసే రైతులకు ఏమైనా సమస్యలు తెలుసుకోవాలంటే 9849715564 నెంబర్ కు సంప్రదించాలని భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ఎస్ఎస్ తెలిపారు.

## డిఎల్‌డిఓ సువార్తమ్మ ఫిర్యాదుపై విచారణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో పంచాయతీ పరిపాలన సక్రమంగా లేదని పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు ఆ గ్రామానికి చెందిన దాసరి కృష్ణ జిల్లా పంచాయతీరాజ్ డిఎల్‌డిఓ ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డిఎల్‌డివో ఎస్.సువార్తమ్మ ఇచ్చిన పిటిషన్ మేరకు విచారణ కొరకు రావడం జరిగింది అయితే ఇంతలో పంచాయతీ కార్యదర్శి పిలిపించగా పంచాయతీ సంబంధించి రికార్డులన్నీ ఉన్నాయా అవి తీసుకొని రండి మీ మీద ఆరోప ణలు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శిని డిఎల్‌డిఓ ప్రశ్నించగా తమకు ఎటువంటి నోటీసులు అందలేదని సమాచారం లేదని ఒక వారం రోజులు కేటాయిస్తే మీకు పూర్తి రికార్డులు అందిస్తానని పంచాయతీ కార్యదర్శి ఈ విచారణలో తెలపగా అందుకు పిటిషన్ దారులు సరే అని వచ్చే నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు కే.బిట్ర గుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ విచారణ చేపడతారని డిఎల్‌డిఓ సువార్తమ్మ తెలి పారు. సరే అని పిటిషన్ దారులు సహకరించారు. అయితే ఇంతలో ఆ గ్రామానికి చెందిన బ్రహ్మయ్య తను ఆ గ్రామంలో కాంట్రాక్ట్ కొరకు సైడ్ కాలవలు నిర్మాణం చేపట్టి 15 నెలల అవుతున్నప్పటికీ ఇంకా మూడు లక్షల 70 వేల రూపాయలు చేసిన పనికి బిల్లు రావాలని దానికి పంచాయతీ సర్పంచ్ సహకరించకపోవ డంతో తన బిల్లు ఆగిపోయిందని పరుసార్లు పంచాయతీ కార్యదర్శులు చెప్పిన నావల్ల కాదంటూ చేతులెత్తేశారని ఆయన ఆవేదనలతో వ్యక్తం చేశారు. అదే మాదిరిగా ఎస్టీ కాలనీ చెందిన యువ నేతలు రాహుల్ మా ఎస్టీ కాలనీలో శానిటే షన్ ఇంతవరకు చేపట్టలేదని ఎక్కడ చెత్త అక్కడే ఉందని పంచాయతీ కార్యదర్శి పలు సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన డిఎల్‌డివో ఫిబ్రవరి 7వ తేదీన జరిగే విచారణ చేపడతామని ఆమె తెలిపారు. పంచాయితీ వార్డు మెంబర్‌లతో ఈ 18 నెలలు ఎటువంటి గ్రామసభలు చేపట్టలేదని తీర్మానాలు చేపట్టలేదని అయినా పట్టి కూడా నిధులు డ్రా చేసినట్టు పూర్తి సమాచారం సాక్షాలు మా వద్ద ఉన్నాయని బ్రహ్మ య్య ఆవేదనతో తెలిపారు. ఈ విచారణలో ఎంపీ డీవో ఎంవి రమణమూర్తి డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు పాల్గొన్నారు.

## భూసార కార్డు ఆధారంగా సాగు చేయాలి



పామూరు, మేజర్‌న్యూస్: భూసార పరీక్షా ఫలితాల కార్డు ఆధారంగానే పంటల సాగు చేయాలని అలా చేస్తే భూమి సారవంతమై దిగుబడులు పెరుగుతాయని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి.శేషమ్మ తెలిపారు. మండలంలోని రావిగుంటపల్లి, వగ్గంపల్లి, చింతలపాలెం, వెంకటాపురం గ్రామాలలో శుక్రవారం మండల వ్యవసాయాధికారి టి.అబ్రహాం లింకన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భూసార పరీక్షా ఫలితాల కార్డు అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల కార్డు ద్వారా నేలలో ఉన్న పోషక విలువలను గుర్తించి దానికి అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలని సూచించారు. సేంద్రియ, జీవన ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారత నశించడంతో పాటు పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. పంటలు వేసే ముందు జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నితే భూసారం వృద్ధి చెంది కర్బన శాతం పెరిగి నేల మరింత సారవంతమవుతుందని వివరించారు. మండల వ్యవసాయాధికారి టి.అబ్రహాం లింకన్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవసాయ పథకాలు రైతులకు అందుబాటులో ఉన్న సేవలు అలాగే ఎ.పి.ఎఫ్.ఆర్ మొబైల్ యాప్ ద్వారా రైతులు పొందగల సమాచారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిఎ మనీషా, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## అహింసా మూర్తికి ఘన నివాళి

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు, అహింసా సిద్ధాంతకర్త, జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో నిర్వహించారు. పట్టణ కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాపూజీకి ఘన నివాళులర్పించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, కూటమికి చెందిన సీనియర్ నాయకులు, జనసేన, బీజేపీ ప్రతినిధులు, తెలుగు యువత నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని బాపూజీకి నివాళులు అర్పించారు.